నవతెలంగాణ

మహబూబ్‌నగర్

ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

1

నేటితోముగిసిన ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికలు నేపథ్యంలో శనివారం వరకు ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసింది. బాలానగర్ మండల కేంద్రంలో శనివారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ ప్రతిపాదించిన సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బాలానగర్ మండల కేంద్రంలో రచ్చకట్ట వద్ద ఎన్నికల ప్రచారంలో ప్రసంగించారు కారు గుర్తుకే ఓటు వసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కారు గుర్తు నెంబర్ 3 అని ఎలక్షన్ బూతులు రెండు బాక్సులు ఉంటాయన్నారు. ఆచితూచి ఓటు వేయాల్సిందిగా ఆయన కోరారు.ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అవి మానుకోవాలని ఆయన గుర్తు చేశారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ- హన్వాడ



మండలం పరిధిలోని గుడి మల్యాపూర్ గ్రామంలో సాకల్ పల్లి గ్రామానికి చెందిన శంకర్ నాయక్ అక్రమంగా ఇసుక తరలిస్తుండగా హన్వాడ పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ కు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున ట్రాక్టర్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బాలానగర్లో మద్యం పట్టివేత

- మద్యం రెండు కోట్ల 30 లక్షలు విలువ అంచాన
- డీఎస్పీ వెంకటేశ్వర్లు మీడియాతో వెల్లడి



నవతెలంగాణ బాలానగర్

తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాలలో రెండు రోజుల్లో జరగనున్న ఎన్నికలకు భారీగా మద్యం తరలి స్తున్న లారీని పోలీసులు పట్టు కున్నారు. శుక్రవారం రాత్రి గోవా నుంచి ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి కి వెళుతున్న మద్యం లారీని బాలా నగర్ పోలీసులు భూత్పూర్ పోలీ సులు ఇచ్చిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి 11 గంటలకు లారీని పట్టుకున్నారు. మద్యం రెండు కోట్ల 30 లక్షలు విలువ ఉండవచ్చునని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు బాలనగర్ పోలీస్ స్టేషన్లో మీడియాతో వెల్లడించారు. గోవా నుంచి నేరుగా రాజమండ్రి కి డ్రైవర్ల సహాయంతో తరలిస్తున్న లారీ బాలానగర్ జాతీయ రహదారిపై హైదరాబాద్ వెళుతుండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ఈమధ్య ఎవరు పంపిస్తున్నారు ఎక్కడికి వెళ్తుంది తమకేమీ తెలవదని డ్రైవర్. క్లీనర్ పోలీసులకు తెలిపారు లారీలో మద్యం నింపి పైన వెలికి భాగాల్లో ఎరువుతో నింపారు అనుమానం రావడంతో పోలీసులు ఎరువులు తొలగించగా మద్యం బయటపడినట్లు తెలిపారు బాలానగర్ ఎస్ఐ త్రిపాటి పోలీస్ సిబ్బందిని అభినందించారు ఈ విలేకరుల సమావేశంలో జడ్చర్ల సిఐ నాగార్జున గౌడ్ ,రాజాపూర్ ఎస్సై రవి నాయక్ ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వంశీ చందర్‌రెడ్డిని గెలిపించాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

13న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్‌రెడ్డిని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ జిల్లా కార్యదర్శి ఎస్ కురుమూర్తి ఒక ప్రకటనలో కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. బీజేపీ మోడీ పాలనలో 10 ఏళ్లలో కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారు మండిపడ్డారు.ఎన్నో త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లు మార్చి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సమస్యల పట్ల పార్లమెంటుకు పోటీ చేస్తున్న అభ్యర్థి నుండి ప్రధాని మోడీ వరకు ఒక్క మాట అయినా.. మాట్లాడటం లేదన్నారు. ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేసి లక్షలాది మందిని ఉపాధి కల్పించిన ఈ రంగాలను ప్రయివేటు వారికి అప్పచెప్పి వారివర్గ నీతిని చెప్పకనే చాటి చెబుతున్నారు. పదేళ్ల కాలంలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో ఎక్కడ చెప్పరు. దేశాన్ని అప్పుల కుప్పగా మార్చి గాలి మాటలతో బూటకపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నారని వారుఆరోపించారు. బీజేపీ పాలన ఇంట్లో ఈగల మోత బయట పల్లికీ మోతగా ఉందని వారు దుయ్యబట్టారు.బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని వారు కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశి చంద్ రెడ్డిని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లాదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్

నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ హటావో దేశ్ కి బచావో అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లాదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ లు తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ మండలంలోని .కోడూరు జమిస్తాపూర్ గ్రామాలల్లో ఉపాధి పని ప్రదేశాల దగ్గర కూలీలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పది సంవత్స రాలఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దేశంలో పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలకు చేసింది ఏమీ లేదన్న ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేదలకు చేసింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు సీనియర్ నాయకులు జాంగిర్ నాయకులు దున్నా కాదర్నాయకులు దున్నా కాదర్ భగవంతు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం పరిసమాప్తం

- ర్యాలీలు, బహిరంగ సభలు డీజేలకు ముగింపు
- గుంపులుగా కాదు...ఒంటరిగానే ప్రచారం
- మద్యం షాపులు, తెరిస్తే చర్యలంటూ... హుకుం
- నేటి నుంచి తెరవెనక రాజాకీయాలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఈనెల 18 ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. 25 నామినేషన్లకు చివరి తేది కాగా 26 నామినేషన్ల పరిశీలన, 29న ఉపసంహరణ,11 వరకు ప్రచార గడువు ఇచ్చారు. 13 ఎన్నికల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నాగర్‌కర్నూల్,మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 4004 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.7748 మంది పోలింగ్ సిబ్బందిని నియామకం చేశారు.ఒక వైపు ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరగడానికి ఏర్పాట్లు పూర్తి చేయగా మరోవైపు రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమం ముగింపు చేసుకొని ఓటర్లను ప్రసన్నం చేయడానికి శత విధాలుగా ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ప్రచారం పక్షం రోజులుగా సాగింది. జీపు, ఆటో, వ్యాన్ల ద్వారా డీజేలు పెట్టి పాటలు పాడుతూ.. నృత్యం చేస్తున్న ఓటర్ల ఆకట్టుకున్నారు.బీజేపీ 10ఏండ్ల పాలనను ఎండగడతుంటే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా తిరిగి ఓట్లేలా అడుగుతారని ఎదురు ప్రశ్నల వర్షం కురిపించారు. ఊరేగింపులు, బహిరంగ సభలతో జిల్లాలు దద్దరిల్లాయి. అయితే నేటితో ప్రచారం ముగియగా ఇక ఇంటింటికీ ఒకరిద్దరు వెళ్లి తమ పార్టీకే ఓటేయాలని చెబుతున్నారు. అయితే డబ్బులు ఏర చూపే పనిలో ఉన్నారు. రానున్న 24 గంటలు రాజకీయ పార్టీలకు కీలకం కానున్నాయి.ఈ ఒక రోజులోనే దేశ భవిష్యత్‌ను నిర్ణయించే విధంగా ఓటర్లు తమ అభిప్రాయాన్ని చెప్పే అవకాశాలున్నాయి.



హన్వాడలో..

ఓటర్లను ఎన్ని రకాలుగా మభ్య పెట్టాలో అన్ని రకాలుగా ప్రలోభాలు పెట్టారు. ముఖ్యంగా బీజేపీ నాయకులు లౌకికవాదానికి తూట్లు పొడిచి ఓట్లు అడుగుతున్నారు. జై శ్రీరాం, భారతమాతాకి జై అంటూ నినాదాలు చేస్తున్నారు తప్ప ప్రజలకు ఉపయోగపడే ఏ నినాధం చేయడం లేదు.లౌకిక ప్రజాస్వామిక శక్తులకు ఓటేయాలని పలు ప్రజాసంఘాల నాయకులు కోరారు.

ఓటర్లు ఎటువైపు

నవతెలంగాణ హన్వాడ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నేటితో ముగియనుంది మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గం హన్వాడ మండలంలో గ్రామాలలో కాంగ్రెస్ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కార్నర్ మీటింగులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రచారాలు చేశారు పార్టీల వైఫల్యాలు గతంలో చేసిన అభివృద్ధి పెండింగ్ పనులపై ఒకరినొకరు విమర్శలు గుర్తించుకున్నారు రెండు రోజుల్లో ఓటు హక్కు వినియోగించుకునే ప్రజలు ఎటువైపు ఓటేస్తారని రాజకీయ పార్టీలు విశ్లేషణలు చేస్తున్నారు తమ పార్టీకి అనుకూలంగా ప్రచారాలు చేశామని ఒక పార్టీ వారు తమ కానుకూలంగా ఓటర్లు తమ వైపు ఉన్నారని ఇంకో రాజకీయ పార్టీ నాయకులు గెలుపోవటములపై నల్ల గుల్లలు పడుతున్నారు మండలంలో టిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరిన కొంతమంది మండల స్థాయి నాయకులు మండలంలో తమకు అనుకూలంగా ఉన్న క్రింది స్థాయి కార్యకర్తల ద్వారా ఓట్లు వేయించుకున్నందుకు ప్రయత్నాలు చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతుంది 6 గ్యారంటీల హామీలు తమకు అనుకూలంగా ఉంటాయని అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ జిల్లా వాసి ప్రజలు తమకు ఓటు వేస్తారని కొంతమంది నాయకులు చెబుతున్నారు దేశం భద్రత కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం మళ్లీ మూడోసారి అధికారంలోకి వస్తుందని ధీమా బిజెపి పార్టీ నాయకులకు కొనసాగుతుంది మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది రెండు రోజుల్లో తమ యొక్క ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతారు నాయకుల భవిష్యత్తు ఓటర్ల చేతుల్లోనే ఉందని పలువురు కోరుతున్నారు

పార్లమెంటు ఎన్నికల ప్రచార సమరం ముగిసింది. రాజకీయ పార్టీలు అస్త్రసన్యాసం చేశారు. ర్యాలీలు,బహిరంగ సభలు, డీజే శబ్ధాలను ముగింపు పలికింది. శనివారం సాయంకాలం ఐదు గంటలకు పట్టణాలతో పాటు గ్రామాలు మూగబోయాయి. ప్రచార రథాలు ఆగిపోయాయి. ఉపన్యాసాలు ఊరేగింపులు ఆగిపోయాయి. మద్యం షాపులు సైతం నేటి నుంచి ఈనెల 13 వరకు మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రచారం ముగిసినా... నేటిని ఒకరిద్దరు ఇంటింటికి తిరిగి ఓట్లడిగే అవకాశాలున్నాయి. మధ్య సరఫరా, డబ్బుల పంపిణీకి మిగిలిన రెండు రోజులే కీలకం కాబట్టి నాయకులు అధికారుల కళ్లు కప్పి ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.

మూగబోయిన మైకులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పార్లమెంటు ఎంపీ ఎన్నికల సందడీ శనివారం ముగిసింది. నెల రోజులు పాటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు ప్రచారం వేడెక్కించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ప్రధానంగా చూడు పార్టీల మధ్యనే పోటీ ఉంటుంది. వనపర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట యోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉండటంతో కాంగ్రెస్ అభ్యరి మల్లు రవి గెలుపు ధీమాలో ఉన్నారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు.ఆల ఇతర యోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీ అభ్యరిని గెలుపు కోసం శక్తి వంచనకృషి చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,బీజేపీ అభ్యర్థి భరత్ ఉన్నారు.హిందువులంతా తనకే ఓట్లువేసి గెలిపిస్తారనే ధీమాతో ఉన్నారు.

నేటి నుండి తెరవెనుక రాజాకీయాలు

నెల రోజులుగా ప్రచారాలు నిర్వహించిన అభ్యరులు ఆదివారం నుంచి తెలరవెనక రాజకీయాలు చేసేందేంకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు నాయకులు వెంట ప్రచారానికి వెళ్లిన కార్యాకర్తలకు రోజుకు రూ.200 నుంచి రూ.300లతో పాటు మందు కూడా పంపిణీ చేసినట్టు సమాచారం. ఏది ఏమైనా రెండు రోజులు నాయకులు, కార్యకర్తలను విస్మరిస్తే తమ కొంప ముంచుతారోననే భయం నాయకులకు పుట్టుకొచ్చింది.

జోగులాంబ ఓట్లేకీలకం..

నాగర్‌కర్నూల్ పార్లమెంటు సెగ్మెంట్‌లో జోగులాంబ గద్వాల జిల్లాలోలలోని గద్వాల, అలంపూర్ యోజక వర్గాల లకం కానున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినా, నడిగడ్డిలో మాత్రం బీర్ఎస్ అభ్యరులు గెలుపొందుతారని తెలిపారు.2019 పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలో రెండు యోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి 86,289 ఓట్లు రాగా, బీఆర్ఎస్ 1,54,382 ఓట్లు వచ్చాయి. బిజేపికి 48,398 ఓట్లు దక్కించుకున్నది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 1,60,548 ఓట్లు రాగా బీఆర్ఎస్‌కు 1,98,177 వచ్చాయి. బీజేపీకి 12,133 ఓట్లు వచ్చాయి. బీజేపీ విషయానికోస్తే హిందుత్వా ప్రజల్లోకి తీసుకళ్లి గెలుపొందాలనే ప్రయత్నం చేస్తుంది.

గద్వాల రౌడీలకు పాలమూరు ఆత్మగౌరవానికి మధ్య పోరు

- పాలమూరు అభివృద్ధిపై బిజెపి వెన్నుపోటు
- డబ్బుల సంచులతో బీజేపీ నాయకులు ?
- మహబూబ్‌నగర్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గద్వాల రౌడీలకు పాలమూరు ఆత్మ గౌరవానికి జరుగుతున్న యుద్ధంలో ప్రజాస్వామిక లౌకిక మానవీయ కోణానికి మారుపేరుగా నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఇక్కడ కాంగ్రెస్‌ను ఓడకొట్టడం ద్వారా ప్రజా స్వామ్యాన్ని అపహస్యం చేసేలా కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీసీసీ కార్యాలయంలో ఆయన అత్యవసర విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారతదేశ లౌకికవాదా వస్తున్న ముప్పును నివారించడానికి బిజెపిని ఓడించడానికి బీఎస్పీ కాంగ్రెస్తో కలిసి రావడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. దేశం ప్రమాదంలో చిక్కుకున్న ఈ సమయంలో ప్రజాస్వామ్యత వాదులంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. 70 ఏళ్ల తర్వాత రాష్ట్రానికి నాయకత్వం వహించే బాధ్యత వచ్చిందని దీనిని మనము పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. మతతత్వం దేశానికి ఎంత ప్రమాదకరమో ప్రపంచ దేశాల చరిత్ర ఒకసారి పరిశీలిస్తే మనకు తెలుస్తుంది అన్నారు. ఇప్పటివరకు తెలంగాణలో మెదక్ సిద్దిపేట తప్ప ఇతర ప్రాంతాల అభివృద్ధి చెందలేదు. ఇప్పుడు మహబూబ్‌నగర్ అభివృద్ధి కోసం 50 వేల కోట్లతో ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశారని ఆయన గుర్తు చేశారు. సిసి రోడ్లు బిటి రోడ్లు విద్య వైద్యం ఎం ఎం టి ఎస్ వికారాబాద్ కృష్ణ రైల్వే రైలు ఏర్పాటుచేసి ఈ ప్రాంత ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేస్తారని ఆయన అన్నారు. అనేక ప్రాంతాలు పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి అయితే ఆర్థికంగా అభివృద్ధి జరిగే యువతకు ఉపాధి లభిస్తుందని గుర్తు చేశారు. శరవేగంగా పాలమూరు అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేని కొందరు ఆటంకపరిచే విధంగా గుట్టలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలుగా ఉన్న అరుణమ్మ ఈ ప్రాంత అభివృద్ధికి ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కేంద్రీయ విద్యాలయాలు తీసుకురావడానికి ఎందుకు ప్రయత్నం చేయలేదని ప్రశ్నించారు. గద్వాల మాఫియా తో పాటు ఢిల్లీ పెద్దల నుండి డబ్బులు సంచులు వస్తున్నాయని పసిగట్టి వాటిని పట్టుకొని జేజమ్మకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. డబ్బులు పంచి మద్యం ను ఏరులై పారించి గెలిచే సాంప్రదాయం గద్వాల నాయకులదన్నారు. ఇప్పటికే గద్వాల రౌడీలు పాలమూరులో నిష్ట వేశారని వీరిని పసిగట్టి చట్టపకారం శిక్షపడలా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రశాంతమైన వాతావరణాన్ని గద్వాల రౌడీలు చిచ్చుపెట్టేలా వ్యవహరిస్తారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధి అయితే తమ పార్టీ ఉనికిలో లేకుండా పోతుందన్న భావనతో ఓడించాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ చీకటి ఒప్పందంతో ముందుకు వెళుతున్నాయి కదా అని విలేకరులు ప్రశ్నించగా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను లేకుండా చేసే మంత్రుల ప్రకటనలను బిఆర్ఎస్ నాయకులు ఎందుకు ఖండించడం లేదన్నారు. అందుకే బీఆర్ఎస్, బీజేపీలో చీకటి ఒప్పందం కుదుర్చుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై యుద్ధం ప్రకటించారని ఆయన అన్నారు. లౌకిక తత్వానికి మారుపేరుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి పాలమూరు ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ ,వినోద్ కుమార్ ,జహీర్ ,అక్తార్ ,సంజీవ్, ముదిరాజ్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాలరాస్తున్న శక్తులను పారదోలాలి

- ప్రముఖ సామాజిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

దేశంలోని రాజ్యాంగాన్ని కాల రాస్తున్న శక్తులను పారదోలాలని ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేష కులు పరకాల ప్రభాకర్ అన్నారు. శని వారం జిల్లా కేంద్రంలోని ఓఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన రాజ్యాంగాన్ని కాపాడు కుందాం అనే సదస్సులో పరకాల ప్రభాకర్ పాల్గొని ప్రసం గించారు మణిపూర్లో జరిగిన సంఘటనలు మనవరకు రాము అని అనుకోకూడదని, దేశంలో ఎక్కడైనా జరగొచ్చని అన్నారు. దేశంలో 10 ఏళ్ల పరిపాలనలో పెద్ద నోట్ల రద్దు చేసినప్పుడు ప్రజల్లో ఆగ్రహం వచ్చిందని,కరోనా కష్టకాలంలో భారత్ బంద్ పిలిపిచ్చి లక్షలాదిమందిని కాలినడకల నడిపించి చావులకు కారణమైనప్పుడు ప్రజలలో తీవ్రమైన ఆగ్రహ వేషాలు వెల్లువెత్తినాయని,పెట్రోల్ డీజిల్ ధరలు భార్యా పెరిగినప్పుడు మధ్యతరగతి ప్రజల్లో భారీ ఎత్తున వ్యతిరేకత వచ్చిందని కానీ బిజెపి ప్రభుత్వం ఒక మతం పేరుతో ప్రజలలో పూనకం సృష్టించి వాటిని మరిపించే కుట్ర జరుగుతుందని తెలిపారు. ప్రజలలో పూనకం సృష్టించి రాజకీయ లబ్ధి పొందే శక్తులను లౌకిక శక్తులు మేధావులు రాజకీయ విశ్లేషకులు ప్రజల్లో ఉన్న ఆ భ్రమలను తొలగిస్తే శక్తులు ఓటమి జరగడం ఖాయం అన్నారు. ఈ దేశంలోని ఈ పట్టణంలోని చదువుకున్న మేధావులు రాజకీయ నాయకులు ప్రజలలో ఉన్న పూనకాన్ని పోగొట్టగలిగితే మన దేశం కోసం జరిగిన సుదీర్ఘ స్వాతంత్ర్యం పోరాటంలో ఎలాంటి పాత్రలేని సంస్థలు, పార్టీలు వారు ఈ దేశం అందరిది కాదంటున్నారు. ఈ దేశం అందరిది అనే విలువ అనాదిగా వస్తున్నదని అన్నారు. ఈ దేశంలో సమాన హెూదా హక్కు, గౌరవంగా జీవనం కొనసాగించే స్వేచ్ఛ కోసం మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు.సయాసర్ ఎం.టర్ అమెర్లీఫోన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా తప్పనిసరిగా ఓటు వేయాలని కోరారు ఇంకా ఈ సదస్సుత మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వార్. జీడీజేపిన ప్రతినిది రవీందర్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి తదితరులు ప్రసంగించారు. సదస్సులో రాష్ట్ర కార్యదర్శి ఖలీల్, ప్రతినిదులు హనీఫ్ అహ్మద్, లక్ష్మణ్ గౌడ్. వల్లభాపురం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ స్థాయిలో సీఎం ప్రతిష్ట పెంచుదాం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్ నగర్



డిల్లీ స్థాయిలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టను పెంచుదాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శని వారం మెట్టుగడ్డ నుంచి న్యూటౌన్, వన్ టౌన్, పాన్‌చౌరస్తా గడియారం, తెలం గాణ చౌరస్తా మీదుగా ఎర్రసత్యం చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రజలు వివేకవంతులు, విజ్ఞత కలిగిన వారు.సరియైన సమయంలో సరియైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. మన పాలమూరు గౌరవం నాడు కరువు జిల్లాగా గుర్తింపు పొందింది కానీ నేడు ఓ యోధుడి వల్ల ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది ఆ యోధుడు ఎవరో కాదు మన పాలమూరు ముద్దు బిడ్డ రేవంత్ రెడ్డి గారు అని ఆయన స్పష్టం చేశారు.మన పాలమూరు బిడ్డ మూడు నెలల లోపే పది వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు వచ్చే ఐదు సంవత్సరాలలో చేసుకుందామని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డికి మనం అండగా నిలిచి వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,ఎన్‌పివెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ ఆలి, తదితరులు పాల్గొన్నారు.

మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- నాగర్ కర్నూల్ జిల్లా పత్రిక సమావేశంలో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం
- ఎమ్మార్పీఎస్ ఫౌండర్ . జనరల్ సెక్రెటరీ దేవని సతీష్ మాదిగ
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉట్ల వరప్రసాద్

నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



మల్లు రవిని నాగర్ కర్నూల్ ప్రజలు 2లక్షల మెజారిటీతో గెలిపించాలని దేవని సతీష్ మాదిగ అన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ కి ఓటు వేస్తే రిజర్వేషన్లు పోతాయన్నారు..రాహుల్ వస్తే రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కరీంనగర్ జిల్లాలో ఎస్పీగా పని చేసినప్పుడు ఎంతో మంది అమాయక యువకులను నక్సలైట్‌ల పేరుమీదతో ,సానుభూతి పరుల పేరుతో ,నక్సలైట్లకు అన్నం పెట్టే పేరు తో వందల మంది ఎస్సీ ఎస్టీ నిరుపేద యువకులను ఎన్కౌంటర్ లు చేసి చంపిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నక్సలైట్ టార్గెట్‌లో ఉన్నాడు...తను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు గురుకుల లో చేరి పేద విద్యార్థులకు సేవ చేస్తున్నానని ఫోకస్ చేసు కొని బహుజన రాజ్యంగా పేరు ఉద్యో గానికి రాజీనామా చేసి బీఎస్పీలో చేరి అంబెద్కర్ కళలు గన్న బహు జన రాజాన్ని తెస్తా అని తెలం గాణ రాష్ట్రం లో ఊరు వాడ తిరిగి అసెంబ్లీ ఎన్నికల్లో తను పుట్టి పెరిగిన అలంపూర్ వదిలి సిర్పూర్ ఖాగజనగర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపో యారన్నారు. ప్రవీణ్ కుమార్ ఎన్నికల అయిపోయిన 10 రోజులకే బహుజన వాదాన్ని పక్కకు పెట్టి కేసీఆర్ దగ్గర కు వెళ్లి బానిస గా మారి భజన చేస్తున్నాడు.ఈ లాంటి ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్న కులం పేరుతో ఓటు వేస్తే బహుజన వాదాన్ని బొంద్ద పెడతాడు. ఇతనికి ఓటు వేస్తే కేసీఆర్ కు ఓటు వేసి నట్టే.డా. మల్లు రవి గారిని నాగర్ కర్నూల్ ప్రజలు 2లక్షల మెజారిటీ తో గెలిపించి ,రాహుల్ గాంధీని ప్రధాని చెయాలన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో తెలంగాణ లో 14 ఎంపీ సీట్లు గెలుస్తుందన్నారు.

సిద్ధాంతాలను తూచా తప్పకుండా అమలు చేసేదే బీజేపీ..

బాబు సాహెబ్ అంబెడ్కర్ రచించిన భారత రాజ్యాంగం లో మను ధర్మ సూత్రాలు మచ్చు కైనా లేవని ఈ రాజ్యాంగంలో మా సనాతన మను ధర్మానికి వ్యతిరేకంగా ఉందని 1950లోనే ఆర్ఎస్ఎస్ ప్రకటించింది. బీజేపీ అధికారంలోకి వచ్చిన రోజు సంపూర్ణ మెజార్టీతో గెలుపొంచిన రోజు భారత రాజ్యాంగంను,రిజర్వేషన్లు ను రద్దు చేస్తామని 1950 ప్రకటించిందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పత్రిక సమా వేశంలో మాట్లాడుతూ మోదీ కి ఓటు వేసి ప్రధాని చేసిన రాజ్యాంగాన్ని మారుస్తాడు. అదే విధంగా 2 సం. రాల క్రితం కేసీఆర్ కూడా రాజ్యాం గాన్ని మారుస్తానన్నారని గుర్తుచేశారు. అయితే రాజ్యాం గానికి, రిజర్వేషన్లు తొలిగించాలి చూస్తున్న ఈ రెండు పార్టీలను ఓడించి అదేవిధంగా రాజ్యాం గాన్ని, రిజర్వేషన్లు కాపాడే కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దామన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఉట్ల వరప్రసాద్ మాట్లాడుతూ మాదిగలకు భవిష్యత్ లో సముచిత స్థానం కలిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా వుండి చేతి గుర్తుకు ఓటు వేసి డా. మల్లు రవిని ఎంపీగా గెలిపించాలని కోరారు.

నవతెలంగాణ
2
వనపర్తి
ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

ప్రచారం బంద్



• జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : వనపర్తి జిల్లాలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రవర్తనా నియావళి, క్రిమినల్ కోడ్ యాక్ట్ సెక్షన్ 144 ప్రకారం మే, 11 శనివారం సాయంత్రం 6 గంటల నుండి రాజకీయ పార్టీల ప్రచారం పరిసమాప్తం చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం సాయంత్రం 6.00 గంటల తర్వాత అభ్యర్థులకు ప్రచారం చేయడానికి వచ్చిన ఇతర ప్రాంతం వారు నియోజకవర్గం వదలి వెళ్లిపోవాలని ఉత్తర్వు ల్లో పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 6.00 గంటల నుండి పోలింగ్ రోజు సోమవారం సాయంత్రం 6 గంటల వరకు లిక్కర్ శాపులు, కల్లు దుకాణాలు అన్ని మూసి ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా కౌంటింగ్ రోజు అయిన జూన్ 4వ తేదీన ఉదయం నుండి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు మద్యం షాపులు మూసి ఉంచేవిధంగా ఉత్తర్వులు జారీ చేసారు.పోలింగ్ రోజున బూత్ ల వద్ద 100 గజాల పరిధిలో గుమికూడటం, ప్రచారం చేయడం లాంటివి నిషేధం. నేటి సాయంత్రం నుండి 5 మందికి మించి ఒకచోట గుమికుడటం నిషేధం. పై ఉత్తర్వుల్లో జారీ చేసిన నిషేధాజ్ఞలు ఎవరైనా ఉల్లంఘిస్తే క్రిమినల్ కోడ్ యాక్ట్ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు.

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో 144 సెక్షన్ అమలు

వనపర్తి రూరల్ : మే 13న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వనపర్తి జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాల్లో శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మే 11 2024 సాయంత్రం 6 గంటల నుండి మే14 2024 సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని జిల్లాలో ఎవరు కూడా నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగవద్దని, ర్యాలీలు బహిరంగ సభలు నిషేధం అమలులో ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవరు కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ భూమికి ఓడి ఉండవద్దని పోలింగ్ స్టేషన్ దగ్గరలో ఉన్న 100 మీటర్స్ లైన్ దాటి ఎవరూ లోపలికి పోవద్దని ఆమె తెలిపారు.ఈ నియ నిబంధనలకు అధికారులకు సిబ్బందికి పోలీసులకు సహకరించాలని ఈ నియమ నిబంధనలు పాటించకుండా ఇబ్బందులకు గురిచేసిన వారిపైన నియోజకవర్గం కానీ ప్రజలు ఎవరైనా శాంతి భద్రతలకు ఇబ్బంది కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభలకు గురి చేస్తే అలా గురి చేస్తున్నారని సమాచారం తెలిస్తే వెంటనే సి విజిల్ యాప్ లో లేదా డయల్ 100 కి గాని దగ్గరని పోలింగ్ స్టేషన్ కి సమాధానం ఇవ్వాలని ఆమె కోరారు

మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

వీపనగండ్ల: నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ సంపాదనను కొల్లగొట్టి కార్పొరేట్ శక్తులకు దోచిపెడు తుందన్నారు.పేద ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. మతోన్మాదాన్ని పెంచిపోషిస్తుందన్నారు.బిజెపి మతాన్ని అడ్డుపెట్టుకొని పాలన చేస్తూ రాజ్యాం గం స్థానంలో మన సంస్కృతిని అమలు చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. మన సంస్కృతిని అడ్డుకోకపోతే రాజ్యాంగానికి ముప్పు ఏర్పడి సామాన్య ప్రజల యొక్క రిజర్వేషన్లు హరించకపోతాయన్నారు దేశంలో నిరుద్యోగ వ్యవస్థ పెంచి ఉపాధి హామీకి తూట్లు పొడుస్తూ, ప్రజాసంక్షేమ వ్యవస్థను నాశనం చేస్తున్న బీజేపీ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మండల నాయకులు ఆశన్న రామకృష్ణ, నవీన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, పోతుల వెంకటరెడ్డి ,మహేష్, మీసాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు

ఓటుతో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

అమరచింత: పార్లమెంటు ఎన్నికలలో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు గాను ప్రజలందరూ చైతన్యమై ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జిఎస్ గోపి పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మండలంలోని కొంకనివాని పల్లె నుంచి పెద్ద ఎత్తున బైకు ర్యాలీని నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారాన్ని చేశారు. కొంకనివానిపల్లె, పామిరెడ్డి పల్లె మీదుగా అమరచింత మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. అమరచింత పట్టణంలో పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ బీజేపీప్రభుత్వాన్ని ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో ఓటర్లందరూ ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. గత పదేండ్ల బిజెపి పరిపాలనలో దేశాన్ని అధోగతి పాలు చేశారని జీఎస్ గోపి విమర్శించారు. దేశంలో ప్రజా వ్యతిరేక చర్యలను చేపట్టి నిత్యవసర ధరలను పెంచుతూ ప్రజలకు పెను భారం మోపుతూ నెట్టి విరిచేటట్టు చేసిన బిజెపి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఆర్.ఎస్. రమేష్, బి వెంకటేష్, అజయ్, బుచ్చన్న, రాఘవేందర్, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఐ(ఎం) ప్రచారం

వీపనగండ్ల: నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థిని డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని మన సంస్కృతిని తీసుకురావనుకోడానికి కుట్ర చేస్తుందన్నారు బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి కుట్ర చేస్తుందన్నారు. ధరలు నియంత్రించడంలో వైఫల్యం చెందిందన్నారు. తిలకు గిట్టుబాటు ధర తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా వైపల్యం చెందిందన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు అందుకే నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లు రవి చెయ్యి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ బాల గౌడ్ నాయకులు వెంకటస్వామి, కృష్ణయ్య, రంగస్వామి రంగస్వామి శివ నాగరాజు కురుమయ్య పాల్గొన్నారు

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

వనపర్తి : ఈనెల 13వ తేదీన నిర్వహించే పార్లమెంటు ఎన్నికల్లో అధికార బిజెపి పార్టీని ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.గత పది సంవత్సరాల నుంచి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి, నిధులను తగ్గిస్తూ, ఉన్న చట్టానికి తూట్లు పొడుస్తూ, మరోవైపు పట్టణాలలో పేదరికం పెరుగుతున్నా ఉపాధి హామీ లను కల్పించలేదని పేర్కొన్నారు. 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 2022 వరకు దేశంలో ఇండ్లు లేని పేద వాళ్ళందరికీ సంపూర్ణంగా ఇల్లు నిర్మాణం చేసి ఇస్తానన్న మాటను నిలబెట్టుకోలేదన్నారు. తిరిగి మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడం,పేదరిక నిర్మూలన పథకాలన్నీ ఎత్తివేయడం, పేదల అభ్యున్నతికి పనిచేయకుండా పేదల మధ్య మత ఘర్షణలు పెట్టి దేశాన్ని అధోగతి పాలు చేస్తుందన్నారు. పేదలకు ఉచిత బియ్యం ఇస్తూనే ఆ బియ్యాన్ని కొనుగోలు చేసే శక్తి మార్గమైన భూ పంపిణీ చెయ్యదన్నారు. బిజెపి ప్రభుత్వం పేదలకు వ్యతిరేకమైన ప్రభుత్వం కాబట్టి 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను, బీజేపీని ఓడించాలని వ్యవసాయ కార్మికులకు, జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బీజేపీని గద్దె దించాలి

నవతెలంగాణ–పెబ్బేరు

పెబ్బేరు మండల కేంద్రంలో మహాజన హమాలీ సంఘం ఆధ్వర్యంలో జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లు గా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని వారు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తుందని రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని ఈ కుట్రలను తిప్పి కొట్టాలని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కారుచౌకగా బడా కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందని. దేశంలో 25 మంది బడా సంపన్నులకు 16 లక్షల కోట్లు ను దోచి పెట్టిందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానం అమలు చేస్తున్నారని దేశము మొత్తం కూడా 12 గంటల పని విధానం అమలు చేస్తే కుట్ర జరుగుతుందని తెలిపారు.నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. ఇది ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే కుట్ర అని వారు తెలిపారు. మతతత్వ రాజకీయాలు ప్రజాస్వామ్యం మనుగడకు ముప్పని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటితరంగా కార్మికులకు సమగ్రమైన చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు రమేష్ మహాజన హమాలి సంఘం అధ్యక్షులు జగదీష్.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య హమాలీలు రాములు. శ్రీను .వెంకటయ్య. కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలపరచండి : సీపీఐ

నవతెలంగాణ– ఆత్మకూర్

మండల పరిధిలోని జూరాల గ్రామంలో శనివారం ఉదయం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికులను విస్మరించింది కావున కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని ,కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు శ్రీహరి, విజయ రాములు, అబ్రహం, గ్రామ సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

• జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్



వనపర్తి : మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు వనపర్తి జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ ఐడీఓసీలో ఎన్నికల సాధారణ పరిశీలకులు, మూడు జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ సిబ్బందిని మూడవ ర్యాండ్ మైజేషన్ ద్వారా పోలింగ్ నిర్వహణ విధులు కేటాయించారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 296 పోలింగ్ కేంద్రాలు 11 ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాలు వెరసి 307 పోలింగ్ కేంద్రాలకు 20 శాతం అదనంతో 1476 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. 369 ప్రిసైడింగ్ అధికారులు, 369 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 738 ఓపీవోలను తీసుకున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో మొత్తం 17,38,254 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 873340 ఓటర్లు, పురుషులు 864875 మంది ఇతరులు 39 మంది ఓటర్లు ఉన్నారు .వనపర్తి నియోజకవర్గంలో 2,73,863 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,35,876 మంది పురుషులు, 1,37,984 మంది మహిళలు, 3 ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారు.ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది తో పాటు కేంద్ర సాయుధ బలగాలను మోహరించినట్లు తెలిపారు. జిల్లాలో హెూం ఓటింగ్ కోసం 269 మంది(162 మంది పీడబ్ల్యూడీ, 103 సీనియర్ సిటిజన్స్) దరఖాస్తు చేసుకోగా 254 మంది తమ ఓటు హక్కును తమ ఇంటి వద్దనే ఓటు వినియోగిం చుకున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సేవలు నిర్వహించే సిబ్బంది 2718 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఫెసిలిటేశన్ సెంటర్ లో వినియోగించుకున్నారు.ఓటర్లను ఆకర్షించడానికి వనపర్తి జిల్లాలో 7 మోడల్ పోలింగ్ కేంద్రాలు, 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, 1 యువ ఓటర్లు మరొకటి దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.

మోడల్ పోలింగ్ కేంద్రాల వివరాలు -7

పోలింగ్ కేంద్రం సంఖ్య 149 మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, అచ్యుతపూర్, మండల పరిషత్ ప్రాథమిక పాటశాల బుద్దారం పి. ఎస్.నెం.259, పోలింగ్ కేంద్రం సంఖ్య 277 మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాల, కేశం పేట, పోలింగ్ కేంద్రం సంఖ్య 189 మండల పరిషత్ ప్రాథమిక పాటశాల కంచిరావు పల్లి, 231- మండల పరిషత్ ప్రాథమిక పాటశాల వెంకట పూర్, 68- మండల పరిషత్ ప్రాథమిక పాటశాల వీరాయపల్లి, 29- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఘనపూర్ ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా గ్రంధాలయ కార్యాలయం (రాజీవ్ చౌక్) వనపర్తిలో యూత్ పోలింగ్ స్టేషన్ 118 ఏర్పాటు చేసారు. బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల 144 వనపర్తి లో దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాటు.

మహిళా పోలింగ్ కేంద్రాలు - 5

పోలింగ్ కేంద్రం సంఖ్య 110 హరిజనవాడ, వనపర్తి, 125, కార్యనిర్వహక సబ్ డివిజన్ ఇంజనీరు ఆఫీసు వనపర్తి, 128- మహిళా సమాఖ్య భవన్ (ఫైర్ స్టేషన్ రోడ్డు) వనపర్తి, 119- జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, 138- మండల పరిషత్ ప్రాథమిక పాటశాల కే.డి.ఆర్. నగర్, వనపర్తి లో ఆకర్షణీయంగా తయారు చేసి సిద్ధం చేయడం జరిగిందన్నారు.

బిజెపి టిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించండి

కాంగ్రెస్ అభ్యర్థులు మల్లురవి వంశీచందర్ రెడ్డిని గెలిపించాలి

సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ పిలుపు



వనపర్తి : రాష్ట్రంలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీల ఎంపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ తరపున జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం పదేళ్ల ముందు అధికారంలోకి రావడానికి ఉద్యోగ నియామకాల అవకాశాలను చూపి అధికారం చేత పట్టిందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ప్రభుత్వం, తన హయాంలోనే 20 కోట్ల ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న యువతను పట్టించుకోలేదని విమర్శించారు. నిరుద్యోగులంతా రైల్వే స్టేషన్లలో పకోడీలు అమ్ముకొని జీవించాలని,, అదే ఉపాధి మార్గాలంటూ బిజెపి ప్రభుత్వం అవమానించిందన్నారు. కాబట్టి నిరుద్యోగ యువత అంతా బిజెపిని గద్దె దించేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు చేస్తామన్న పీఎం నరేంద్ర మోడీ, రైతులను జీరో చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిందన్నారు. అందులో భాగంగానే రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చిందని, ఎరువులపై ఇచ్చే సబ్సిడీలను రద్దు చేసిందని తెలిపారు. రైతాంగ సమస్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతుంటే దేశానికి అన్నం పెట్టే రైతుల పట్ల కర్కశంగా వ్యవహరించిందని తెలిపారు. రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర వేసుకొని 750 మంది రైతుల చావుకు కారణమైందన్నారు. నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటామని కార్పొరేట్ ఈకరణ చేయబోమని హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం నేటికీ వాటిని ఉపసంహరించుకోలేదన్నారు. ఢిల్లీ ఉద్యమంలో అసువులు బాసిన 750 మంది రైతుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చి గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. మద్దతు ధర చట్టం చేస్తామన్న హామీని నీటి మూటలు అయిందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్, మహబూబ్నగర్ రెండు స్థానాల్లోనూ బిజెపికి ఓట్లు వేస్తే దేశ రైతాంగాన్ని అవమానించినట్లు అవుతుందని తెలిపారు. దేశంలోని చిన్న మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల వారందరికీ నిత్యావసరాల ధరలు తగ్గిస్తామని గొప్పలకు పోయిందని, కానీ అందుకు విరుద్ధంగా ప్రతి వస్తువు పైన 300 నుంచి 400% వరకు ధరను పెంచిందన్నారు. ధరల నియంత్రిక చట్టాన్ని బిజెపి ప్రభుత్వం ఎత్తేసిందన్నారు. దాని ఫలితంగానే దేశంలోని పేదలు, బడుగు బలహీన వర్గాలన్నీ ధరల పెరుగుదలతో బతుకు బండి నీ లాగలేకపోతున్నారని తెలిపారు. పదేళ్ల కాలంలో దేశంలో 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి బయటపడ్డారని మోడీ చెబుతున్నారని పేర్కొన్నారు. అలాంటప్పుడు దేశవ్యాప్తంగా 80 కోట్ల మంది రేషన్ బియ్యం తోనే ఎందుకు బతుకును బండిని లాగాల్సి వస్తుందని ప్రశ్నించారు. నిత్యం బీజేపీ నాయకులు అబద్దాలతో ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నట్టేట ముంచుతున్నారని తెలిపారు. కార్పోరేట్ శక్తులకు అండగా నిలుస్తూ కార్పొరేట్ ఈ కరుణ ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించిందని తెలిపారు. ఫలితంగానే బిజెపికి దేశంలో ఎలక్ట్రోరల్ బాండ్లు సృష్టించి 8500 కోట్ల పండును బిజెపి వసూలు చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న రంగాలను వ్యవస్థలను అన్నిటిని ప్రైవేటీకరం చేసేందుకు, రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోందని, ఆ పని చేసి తీరుతుందన్నారు. దేశ ప్రజల మధ్య మతాల విభేదాలు సృష్టించి దూరం పెంచుతుందన్నారు. రిజర్వేషన్ల రద్దు చేస్తామని బాహాటంగానే చెబుతున్నారని, ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలని, దేశ, రాష్ట్ర ప్రజలు దీనిని గుర్తించాలని ఆయన సూచించారు. కాబట్టి నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరూ దీనిని గమనించి బిజెపికి ఓటు వేయకుండా కాంగ్రెస్ ఓటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బిజెపికి, టిఆర్ఎస్కు వేసే ఓట్లు మునిగిపోతాయని, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి, కుటుంబ సభ్యులు బంధువుల చేత వేయించి బంపర్ మెజార్టీని సాధించేలా చూడాలని ఆయన కోరారు.

శ్రీ రాముడు పేరు చెప్పి ఓట్లు అడిగే వారి కి మోసపోవద్దు

వీపనగండ్ల: శ్రీరాముడు పేరు చెప్పి ఓట్లు అడిగేవారికి మోసపోవద్దని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ ఇండియా కూటమి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరుతూ పనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం శ్రీరాముని దేవాలయం పేరుతో గ్రామాలలో అక్షింతలు పంపిణీ చేసి ఓట్లు దండుకోవడానికి కుట్ర చేస్తుందని వారి మాయలో పడి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శ్రీరాముడు వారి ఒక్కరికి దేవుడు కాదని అందరికీ దేవుడని, ప్రతి పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో శ్రీరాముడికి పూజ చేసి అక్షింతలు వేయడం జరుగుతుందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వైపల్యం చెందిందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్యులపై భారాలు వేయడం జరిగిందన్నారు. ఓటు అడిగే హక్కు బిజెపి వారికి లేదని విమర్శించారు. నాగర్ కర్నూల్ లో బి ఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేయడం, గతంలో కేసీఆర్ ను విమర్శించి వారి పక్క లో చేరి ఓట్లు అడగడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకో వడానికి అవకాశం వచ్చిందని, పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ మల్లురవిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని రాష్ట్ర అభివృద్ధి తోపాటు పార్లమెంటు నియోజకవర్గం, తాలూకా అభివృద్ధి కూడా జరుగుతుందని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో తనను ఏడు సార్లు పోటీ చేయగా, ఆరుసార్లు గెలిపించారని , మీ రుణం ఏమిచ్చిన తీర్చుకోలేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎన్నికల కోడ్ అనంతరం అమలు చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించారని అదే మెజార్టీతో డాక్టర్ మల్లురవిని కూడా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం వీపనగండ్ల బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, గ్రామ కన్వీనర్ సిహెచ్ వెంకటయ్య, నాయకులు ఆశన్న రామకృష్ణ నవీన్ వెంకటేశ్వర గౌడ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, ఎంపిటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్ర కంటి వెంకటేష్ మండల అధ్యక్షులు బీరయ్య యాదవ్, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల, యాదయ్య ఎస్ రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, కావలి మహేష్, సర్వ రెడ్డి వైయస్ వెంకటయ్య, నక్క విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పద్మశాలీల మద్దతు

వనపర్తి : నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి విజయానికి పద్మశాలి ఇల్లంతా కృషి చేయాలని టిపిసిసి చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన పద్మశాలి ముఖ్య సమావేశంలో ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి టిపిసిసి చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు మరియు పద్మశాలి సంక్షేమానికి ప్రధానమైన శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం, కళ్యాణ మండపం జరిగే నిర్మాణం కొరకై చర్చించడం జరిగింది. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల సందర్భంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్దతుగా సంఘ పరంగా అత్యధిక ఓట్లను వేసి,వేయించి మల్లు రవి గెలుపు కోసం కృషి చేస్తామని ముక్తకంఠంతో అందరూ నిర్ణయించారు. గంజి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసి, నల్లమల పులి బిడ్డ, ప్రజలు నచ్చిన, మెచ్చిన అభిమాన నాయకుడు స్థానిక ఎమ్మెల్యే శ్రీ తూడి మెగారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్ డా.జిల్లెల చిన్నారెడ్డి అందరి సహకారంతో మన పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి విజయం సాధించనున్నారని తెలిపారు. కాబట్టి సన్నిహిత సంబంధాలు కలిగిన వీరందరితో ప్రభుత్వ పరంగా పైన తెలిపిన అభివృద్ధి పనులు తప్పక చేసుకునే ఒక అవకాశం మనకు కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కెంచె బాలప్ప, ఉపాధ్యక్షులు చెన్న సత్యనారాయణ, కోశాధికారి గంజి వెంకట రాములు, ట్రస్ట్ వైస్ చైర్మన్ గంజి గోపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చిన్న పద్మ, ఉపాధ్యక్షురాలు గంజి రత్నమ్మ, ప్రధాన కార్యదర్శి కవిత, మహిళా నాయకురాలు తిరుపతమ్మ, పట్టణ అధ్యక్షులు శివరాములు, యువజన నాయకులు కర్లీ శేఖర్, మాకం బాలస్వామి, వరదరాజులు, క్యామ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 144 సెక్షన్ అమలు : ఎస్పీ



వనపర్తి : ఈ నెల 13వ తారీఖున పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వనపర్తి జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్.పి రక్షిత కే మూర్తి అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి రక్షిత కే మూర్తి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘ టనలు జరగకుండా తేది 11 సాయంత్రం 6:00 గంటల నుండి తేది 14 సాయంత్రం 6:00 గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమ లులో ఉంటుందన్నారు. కావున జిల్లాలో ఎవరు కూడా నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగ వద్దన్నారు. జిల్లాలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం ఉంటుందని పార్లమెంట్ ఎన్ని కల పోలింగ్ రోజున ఎవ్వరు కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమికూడి ఉండవద్దన్నారు. పోలింగ్ స్టేషన్ దగ్గరలో ఉన్న 100 మీటర్స్ లైన్స్ దాటి ఎవ్వరు లోపలికి రావద్దన్నారు. కావున జిల్లాలో ప్రజలు ఈ విషయం పైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని, ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే వారిపైన, అలాగే నియోజక వర్గం కానీ, ప్రజలు కానీ మొదలైన వారు ఉండకూడదని అలా ఉన్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోబాలకు గురి చేస్తే అలా గురి చేస్తున్నారని సమాచారం తెలిస్తే వెంటనే సీవిజిల్ ఆప్ లో, డయల్ 100 కి, దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

కాంగ్రెస్ మల్లు రవి గెలుపు కాయం

-మండ్ల దేవన్న నాయుడు

పెబ్బేరు: మోడీ, కేడి అడ్డొచ్చిన ప్రజల నుండి దోపిడీకి గురైన సంపదను ప్రజలకు పంచి తీరుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం సాయంత్రం పెబ్బేరు పురపాలక కేంద్రంలో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్లో మాట్లాడారు. వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ దేశంలో మోడీ దోచుకున్న సంపదను ప్రజలకు పంచి తీరుతామని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రజల సంపదను కొద్దిమంది పెట్టుబడిదారులు ఆదాని, అంబానీ లాంటి వారి చేతుల్లో పెట్టారని, రాష్ట్రంలో కెసిఆర్ దొరల పాలన నడిపించి సంపాదనను లూటీ చేశారని అన్నారు. ఆ రెండు పార్టీలు ప్రజలను దోచుకుంటే కాంగ్రెస్ పార్టీ దోచుకున్న సంపదను ప్రజలకు పంచుతుంది అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బతుకులు మారుతాయని అనుకుంటే దొరల పాలనలో ప్రజలు బానిసలుగా మిగిలిపోయారన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాలు రాకపోగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు అన్నారు. కాంగ్రెస్ ఆయాయంలో కట్టిన జూరాల, బీమా, కల్వకుర్తి ప్రాజెక్టు ప్రాజెక్టులే ఉన్నాయని పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయకుండా జిల్లాకు అన్యాయం చేశారన్నారు. కాలేశ్వరంలోని మేడిగడ్డ ప్రాజెక్టు కృంగిపోయి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా ప్రజలకు సాగునీటిని అందిస్తామన్నారు. 10 సంవత్సరాలలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి బస్సు వేసుకొని తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో శాసనసభలో జనాగణనను తీసుకొచ్చామని అన్నారు. నరేంద్ర మోడీ ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు కు 30 పడకల ఆసుపత్రికి మంజూరు చేయాలని, రెవెన్యూ డివిజన్ ని ఏర్పాటు చేయాలని, కబ్జాకు గురైన సంతస్థలాన్ని కాపాడాలని కోరగా అందుకు మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పంది ంచారు. 30 పడకల ఆసుపత్రి ఏర్పాటును పరిశీలిస్తామన్నారు. అంతకు ముందు పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలు మాట్లాడారు. కార్నర్ మీటింగ్లో జిల్లా పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ నాయకులు రంజిత్ కుమార్ వెంకటసాగర్ సురేందర్ గౌడ్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వనపర్తి : పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థిడాక్టర్ మల్లు రవి గెలుపు ఖాయం అని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌ది ఏకపక్ష గెలుపు అని కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు అన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఆదేశం మేరకు శనివారం వనపర్తి పట్టణ 1వ వార్డు రాయిగడ్డ వీధిలో మండల దేవన్న నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాయిగడ్డ లోతెలంగాణ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల్లో భాగంగా అన్ని వర్గాల ప్రజలతో పాటు మహిళలకు అంద్దేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, కాంగ్రెస్ నాయకులు బోయ మురళి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వంశమోని మోహన్, ఆర్ టి కిరణ్, నాగులపల్లి రాము, మోహన్ రాజ్, తైలం తరుణ్, ఏటీఎం మహేష్, శేఖర్, సింగనమోని ఆంజనేయులు, జ్యోతి, మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

నవతెలంగాణ -పెబ్బేరు

గత అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం పెబ్బేరు పురపాలక కేంద్రం, చెలిమెళ్ళ, మండలంలోని కంచిరావుపల్లి లోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెబ్బేరు సంతలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని ఆరు లేదు కేవలం ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే కల్పించిందన్నారు. అది కూడా మహిళలు కాపురాలు చేసుకోకుండా బస్సుల్లో తిరిగేలా చేసిందని విమర్శించారు. భార్యాభర్తల మధ్య చిచ్చు పెట్టింది అన్నారు.ఇప్పటికీ రైతులకు రైతుబంధు పూర్తిస్థాయిలో వేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీవి అన్ని 420 హామీలే అన్నారు. మరోవైపు మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు పొందాలని బిజెపి పార్టీ చూస్తుందని అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమర్ధుడని ఆయన గెలవడం పట్ల అభివృద్ధి చెందటంతో పాటు పార్లమెంటులో ప్రజల గలాన్ని వినిపిస్తారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు పార్వతీ మహేందర్ గౌడ్, ఎల్లారెడ్డి, రామకృష్ణ గోపి బాబు, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, వనం రాములు యాదవ్, సర్పంచ్ గోవింద నాయుడు, నాయకులు విశ్వరూపం, శాంతన్న, వేణుగోపాల్, మజీద్, వడ్డే రమేష్, ఎల్లారెడ్డి, యాదగిరి, వెంకటన్న గౌడ్ సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం మే 12, 2024 www.navatelangana.com



మల్లు రవిని గెలిపించండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల పరిధిలోని కొండూరులో శనివారం సీపీఐ(ఎం) జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షతన ఉపాధి హామీ కూలీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, కొండూరు మాజీ సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించి మారిన కాండను సాగించిందన్నారు. రూ.14లక్షలు అకౌంట్‌లో వేయకుండా, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా సంపన్న వర్గాలకు ఈ దేశ సంపాదన దోచిపెడుతుందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరుస్తుందన్నారు ప్రజల మధ్యన మతోన్మాదాన్ని సృష్టిస్తున్న బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థిని మల్లు రవిని గెలిపించి పార్లమెంటు పంపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రవి, నాయకులు కురుమయ్య, పలుస రవి, సీపీఐ(ఎం) శాఖ ఎలగౌడ్, రామకృష్ణ, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందించి అన్ని విధాలుగా ఆదుకుంటానని.. ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిలబడతానని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన గుమ్మకొండ అనిత(మున్నీ) అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందింది. శుక్రవారం మృతురాలి కుటుంబానికి వంగ సంతోష్ రెడ్డి రూ.5వేలు, అదే గ్రామానికి చెందిన పాడి రైతు బండి శ్రీశైలంకు చెందిన పాడి ఆవు పిడుగుపాటుకు మృతి చెందింది. బాధిత రైతు కుటుంబానికి తన సొంతంగా రూ.10వేలు, అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన మొల్ల గుడుసబ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వంగ సంతోష్ రెడ్డి సొంతంగా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబాలకు అండగా నిలబడ్డారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కంతం యాదయ్య, టీజేఎస్ ఆలకుంట శంకర్, కాంగ్రెస్ నాయకులు మహమూద్, శ్రీకాంత్, అంజి, శివ, నరేష్, ప్రసన్న కుమార్, అశోక్, నవీన్, చందు, సాయి, శ్రీశైలం, రాఖి, ప్రణీత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు

- దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని స్థానిక సాయి గార్డెన్‌లో శనివారం దళిత పొలిటికల్ జేఏసీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్ వంగూరు జయశంకర్ మాట్లాడుతూ సెక్యులర్ పార్టీ కాంగ్రెస్, అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని పార్లమెంట్ ఎన్నికలలో గెలిచే విధంగా కృషి చేస్తామని చెప్పారు. మల్లు రవి నియోజకవర్గ ప్రజలు ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు అందుబాటులో ఉంటాడని, సాధక బాధకాలను తెలుసుకొని ఆప్యాయంగా మాట్లాడుతారని, ఆపదలో ఉన్న పేదలను ఆదుకుంటారని, అలాంటి వ్యక్తి ఎంపీగా ఉంటే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, అందుకే మల్లు రవికి దళిత పొలిటికల్ జేఏసీ మద్దతు ఉంటుందన్నారు. మల్లు రవిని రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని నియోజకవర్గం ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్ అందుకే ఆయనకు జిల్లా ప్రజలు అండగా నిలబడితే, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాడన్నారు. కార్యక్రమంలో దళిత పొలిటికల్ జేఏసీ గౌరవాధ్యక్షులు బొట శ్రీనివాసులు, మీడియా ఇంచార్జ్ జెట్టి తిరుపతయ్య, మండల అధ్యక్షులు హుస్సేన్, ఇతర సాయి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో మతోన్మాద బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



మండల పరిధిలోని నార్లాపూర్‌లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఎస్.కిరణ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో సీపీఐ(ఎం) కాంగ్రెస్ ఇండియా కూటమి అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయ కులు సలీం, సురేందర్, రాముడు, సత్యనారాయణ, అంజి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామన్ గౌడు, వెంకట స్వామి, సత్యం, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రసవానికెళ్తే గర్భిణీని నిర్వాహకుల గెంటివేత

- డబ్బులు లేనప్పుడు మా ఆస్పత్రికి రావద్దు
- గతి లేని పరిస్థితిలో మరో ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవం
- జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నిర్వాకం

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి డబ్బులకు కక్కుర్తి పడి బిడ్డ మెడకు పేగు చుట్టుకుందంటూ కుటుంబ సభ్యులను ఆందోళన గురిచేసి బాధితుల వద్ద ప్రస్తుతానికి తక్కువ డబ్బులు ఉండడంతో ప్రసవం డబ్బులు చెల్లిస్తామని వేడుకొన్న నిర్వాహకులు కనికరించలేదు. మొత్తం డబ్బులు కడితేనే వైద్యం ప్రారంభిస్తామని తెగేసి చెప్పారు. డబ్బులు తక్కువగా ఉంటే ఇక్కడికి రావద్దంటూ దురుసుగా ప్రవర్తిస్తూ అర్థరాత్రి 12గంటల తర్వాత ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలంటూ నిర్వాహకులు ప్రసవ వేదనతో బాధపడుతున్న కనికరించ లేదు. ఈ ఘటన జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్రిలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జిల్లా కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ కాలనీకి చెందిన తేజస్విని తొలికాన్పు అదే ఆస్పత్రిలో సిజేరియన్ ద్వారా ప్రసవం చేశారు. రెండో కాన్పు కోసం అదే ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటున్నారు. గత మూడు రోజుల క్రితం పురిటినొప్పులతో బాధపడుతూ ఆస్పత్రికి చేరారు. పరీక్షించిన వైద్యులు మెడకు పేగు చుట్టుకుందని కుటుంబ సభ్యులను ఆందోళన గురి చేశారు. రూ.45వేలు వెంటనే కడితే వైద్యం ప్రారంభిస్తామని నిర్వాహకులు చెప్పడంతో ప్రస్తుతం రూ.10వేలు ఉన్నాయని, మొదట వైద్యం చేయాలని బాధితులు కోరారు. డబ్బులు లేనప్పుడు మా ఆస్పత్రికి రావద్దంటూ సమయం అర్ధరాత్రి 12గంటలవుతున్నా పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణీని కనికరించకుండా బయటికి వెళ్లిపోవాలని గద్దించారు. ఆస్పత్రిని నిర్వాహకులను చట్టపరంగా శిక్షించాలని బాధితులు కోరుతున్నారు.

మల్లురవి గెలుపుకు క్రిస్టియన్ మైనారిటీ మద్దతు



కొల్లాపూర్ రూరల్ : మండల కేంద్రంలో స్వస్థత ప్రార్థనా మందిరంలో జరిగిన క్రిస్టియన్ మైనారిటీ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లు రవి సతీమణి రాజ బన్నీ హాజరయ్యారు. ఈ సమావేశం క్రిస్టియన్ మైనారిటీ తాలూకా అధ్యక్షుడు కుల రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి తాలూకా క్రిస్టియన్ మైనారిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాస్టర్ సామ్యూల్, మోసే, యోహన్, సైమన్, సురేష్, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి : రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్



వెల్దండ : అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలనీ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పోతేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధాల ప్రచారంతో అధికారంలోకి వచ్చి ప్రజలను నిండా ముంచిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదన్నారు. రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, 24గంటల కరెంటు ఇవ్వకుండా కాంగ్రెస్ కరువుకు నిలయం చేసిందన్నారు. కళ్యాణ లక్ష్మి, తులం బంగారం, ఇంటికి ఇద్దరు ఆడపడుచులకు రూ.2500, రూ.500 సిలిండర్, ఉచిత కరెంటు, నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ప్రజల్ని నిలువుగా ముంచిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలంతా సుఖపడ్డారని, పదేళ్ల పాలనలో కనిపించని కరువు కాంగ్రెస్ వచ్చిన 4 నెలల్లోనే కరువు మళ్ళీ వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టరాం రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, ఆనంద్, తిరుపతి రెడ్డి, రాజశేఖర్, కొండల్ యాదవ్, శంకర్ నాయక్, గిరి, గణేష్ ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్
- వందశాతం పోలింగ్ నమోదయ్యేలా చర్యలు
- ఓటు వేయాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి

నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఏర్పాటు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, వాస్తవానికి ప్రతీసారి సాయంత్రం 5గంటల వరకే పోలింగ్ గడువు ముగిసేదని, ఈసారి దానిని మరో గంట పాటు పొడిగించామన్నారు. నిర్ణీత సమయం లోపు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన వారికి సైతం ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారన్నారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటిచెప్పాలన్నారు. 18 నుండి 19ఏండ్ల యువతీ, యువకులు ఓటు హక్కు వినియోగించుకునే సంఖ్య 63,328, ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో పాల్గొని తొలి ఓటు అనుభూతి పొందాలన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని దేశలకంటే యువత ఎక్కువగా ఉన్నారని, రాజకీయ నిర్ణయాధికారం యువతదేనని, చైతన్యవంతులై వందశాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకొనేందుకు పోటోతో ఉన్న ఓటరు కార్డ్ లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డ్‌లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు. ఓటర్ ఎపిక్ కార్డు, ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డ్, బ్యాంక్ /పోస్టఆఫీస్ (ఫోటోతో ఉన్నవి) పాస్ బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, జాతీయ జనాభా రిజిస్టరు జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్‌పోర్ట్, పోటోతో ఉన్న ఫించన్ పత్రం, ఉద్యోగులకు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం/ప్రభుత్వ సంస్థలు/పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన పోటో గుర్తింపు కార్డ్, దివ్యంగుల గుర్తింపు కార్డ్, చట్ట సభలలో సభ్యత్వన్ని చూపే అధికారిక గుర్తింపు కార్డ్‌లలో ఎదో ఒక గుర్తింపు కార్డ్‌ను తీసుకొని పోలింగ్ స్టేషన్‌కి వచ్చి ఓటు వేయాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని మొత్తం ఓటర్లు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై వివరిస్తూ ఏడు అసెంబ్లీలోని మొత్తం ఓటర్లు 17లక్షల 38వేల 254మంది వారిలో పురుషులు 8లక్షల 64 వేల 875, స్త్రీలు 8లక్షల 73వేల 340 మంది థర్డ్ జెండర్ 39 మంది అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1264, లొకేషన్స్‌లో పోలింగ్ స్టేషన్స్ 1944, ఉండగా ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్స్ 113 ఉన్నాయని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు నీడ అందించేలా టెంట్లు, టాయి లెట్, ర్యాంపు, వీల్ చైర్, తాగునీరు, ఫ్యాన్, అవకాశం ఉన్న చోట కూలర్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా, సీసీ కెమెరాల నిఘా నీడలో పోలింగ్ జరిపేలా ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు సెల్‌ఫోన్‌లు కూడా అనుమతి లేదన్నారు. ఓటర్లు, ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని, అందరూ సహకరించాలని, పోలింగ్ రోజు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ కోరారు.

ఎన్నికల సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గనికి సంబందించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 905, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశామన్నారు. ఐదు నియోజకవర్గాలకు గాను 1038 టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బందికి మూడవ ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ చేపట్టామన్నారు. 905 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపీఓలను కేటాయించామన్నారు. ఒక్కో



పోలింగ్ బృందంలో ఒక ప్రిసైడింగ్, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ సిబ్బంది ఉంటారని, పోలింగ్ సిబ్బందికి, సూక్ష్మ పరిశీలకులకు ఆయా రిటర్నింగ్ అధికారులు ఆదివారం పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఉత్తర్వులు అందజేస్తారన్నారు. పోలింగ్ సిబ్బంది ఆ ఉత్తర్వుల మేరకు చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్, ఈవీఎంలను సరిచూసుకుని ఆయా కేంద్రాలకు వెళ్లాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, కుమార్ దీపక్, సీతరామారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - బల్మూరు

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి 4వ నంబర్ హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 5 నెలల్లో చేసిన మార్పును ప్రజలకు వివరించారు. 10ఏండ్ల నుంచి నియంత బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ పేద ప్రజలపై మోపిన భారాలను ప్రజలకు వివరించారు. కేంద్రంలోని ఇండియా కూటమి అధికారంలోకి తేవడంమే లక్ష్యంగా పనిచేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత రాష్ట్ర ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల ఏమీ అభివృద్ధి చేయలేదని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకువచ్చి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పరిచేయాలన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఉమామహేశ్వర రిజర్వాయర్లు నిర్మించేందుకు బల్మూరు గ్రామ సమీపన ఏర్పాటు చేశామన్నారు. దీంతో అచ్చంపేట నియోజక వర్గంలో తాగునీటి సమస్య పూర్తిగా శాశ్వతంగా దూరమవుతుందన్నారు. మండలంలోని ప్రజలు సహకరించి ప్రాజెక్టు నిర్మాణానికి తోడ్పడాలన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్, సీపీఐ(ఎం) మండల నాయకులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థి నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానానికి పోటీలో ఉన్న మలు రవి గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. బీజేపీని ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రాకుండా చేసేందుకు బీజేపీని ఓడించాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : ఆగస్టు 15 లోపు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం మండలంలోని కోడిపర్తి, అప్పజిపల్లి, గొరిట గ్రామాలలో కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డా.మల్లు రవికి



మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, ప్రతి నియోజకవర్గానికి మొదట విడతగా రూ.3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. అలాగే ఆగస్టు 15 వరకు 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని కావున ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం గోరిట తండాకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ బహదూర్, వివేక్ రెడ్డి, దానం బాలరాజ్, అశోక్ రెడ్డి, దామోదర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, లక్ష్మీనారాయణ, బెన్నీ, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం నర్సింహాపూర్ గ్రామంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు వంగ రాజశేఖర్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'ఆశా కార్యకర్తలకు ఎలక్షన్ డ్యూటీ డబ్బులు చెల్లించాలి'

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జరిగే 17వ లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఎన్నికల విధులు వేశారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఆశా కార్యకర్తలకు అదనపు డబ్బులు చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత శాసనసభ ఎన్నికలలో ఆశా కార్యకర్తలతో డ్యూటీలు చేయించుకొని కనీసం వారికి కూర్చోవడానికి కూడా కుర్చీలు ఇవ్వలేదన్నారు. అన్నం కూడా పెట్టకుండా తీవ్ర ఇబ్బందుల గురి చేశారన్నారు. ఆశా కార్యకర్తలతో డ్యూటీలు చేయించుకుని ఇప్పటివరకు చాలామంది ఆశా కార్యకర్తలకు డబ్బులు చెల్లించలేదని ఆయన అధికారుల దృష్టికి తెచ్చామన్నారు. మళ్లీ లోక్ సభ ఎన్నికల సందర్భంగా డ్యూటీలు చేయమని ఆశా కార్యకర్తలపై అధికారులు ఒత్తిడి తేవడంతో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకత్వం జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చామన్నారు.



ఈ సమస్యపై స్పందించిన జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకువచ్చి ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించిన ఆశా కార్యకర్తలకు తప్పకుండా డబ్బులు చెల్లించాలని ఆయన తెలిపారు.

దీనికి స్పందించిన కలెక్టర్ బూతుల వారిగా ఆశా కార్యకర్తలకు డబ్బులు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, సహాయ కార్యదర్శి వసుంధర, గౌరమ్మ, సుకన్య, లలితమ్మ, మాధవి, పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపుమేరకు మొలచింతలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మ వెంకటస్వామి, గోద శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాజీ ఎంపీటీసీ గండి భాస్కర్, సిర్థం శ్రీశైలం, అలీ పాషా, మిద్దె నిరంజన్, బండి వెంకటేష్, మల్లేష్, సుల్తాన్, వడ్డే కృష్ణయ్య, గోద పర్వతాలు, అంబటిపల్లి శివ, రాంబాబు, రమేష్, సాయికుమార్, చంద్రమ్మ, లక్ష్మి, నారమ్మ, మాధవిలకు మంత్రి జూపల్లి కృష్ణారావు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొమ్మ రాజు యాదవ్, కొమ్మ, వెంకటస్వామి, హైమావతి బాలస్వామి గౌడ్, ఉప సర్పంచ్ గోదా శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఊరుకొండ : బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభివృద్ధి కోసం ఆనాటి నుండి అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపిస్తే అన్నివేళలా అండగా నిలబడుతుందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాప నిఖిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఊర్కొండ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గువ్వ అంజనేయులు, రాఘవ మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో మాధారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్, అంజి, హర్ష తదితరులు ఉన్నారు.



సబండ వర్గాలకు అండగా బీఆర్ఎస్

- ఎంపీటీసీల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్



నవతెలంగాణ-బిజినేపల్లి

రాష్ట్రంలోని సబండ వర్గాలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని నాగర్కర్నూల్ జిల్లా ఎంపీటీసీల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పింఛన్ రెండింతలు చేసి వృధులను, వితంతువులను, వికలాంగులను ఆదుకున్నాడన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, రైతుభీమా, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి భరోసా కల్పించాడన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాల ద్వారా సాగు, తాగునీటి సమస్యలను అధిగమించామన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగాలని దళిత బంధు, బీసీల కోసం బీసీ బందు వంటి పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడినట్లు తెలిపారు. గ్రామజ్యోతి పథకం, ద్వారా గ్రామాల్లో అండర్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, డంపింగ్ యార్డు, స్మశాన వాటికలు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. హరితహారం ద్వారా ఆరు శాతం అడువుల విస్తీర్ణం పెంచినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా గొంతెత్తి నిలదీయవచ్చన్నారు. పాలెంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, గంగారం, పోలేపల్లి గ్రామాలో మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, అశోక్‌లు ప్రచారం చేశారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు పులేందర్ రెడ్డి, బత్తుల వెంకటేష్ ఉన్నారు.

కోడేరు : మండల పరిధిలోని కోడేరు బాడుగదిన్నె గ్రామాలలో దళిత నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ మాదిగల ఆత్మగౌరవం కోసమే ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కి మద్దతు పలకండని రాష్ట్రంలోని మాదిగల అందరి ఆత్మగౌరవం



కోసం కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు మాదిగలంతా ఐక్యం కావాలని దళిత ఉద్యమ నాయకులు యాప చెట్టులాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలను ఏమాత్రం గుర్తించడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో మూడు పార్లమెంట్ స్థానాలకు గాను ఒక పార్లమెంట్ స్థానానికి కూడా మాదిగ కులానికి ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీ అహంకారానికి నిదర్శనమన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఖమ్మం జిల్లాకు చెందిన మల్లు రవికీ టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. నాగర్‌కర్నూల్ ప్రాంతానికి చెందిన మేధావీ విద్యావంతుడు మాజీ ఐపీఎస్ అధికారి అయిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌నీ మాదిగ కులస్తులందరూ ఐక్యమై గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు భైరపోగు రాజు, రమేష్, మిద్దె రాజు, వెంకటేష్, దళిత నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వెల్దండ : బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ మద్దతుగా నిలవాలని బీఆర్ఎస్ నాయకులు గండికోట రాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి, రాచూర్ తండాలో ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా గండి కోట రాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యావంతుడు, ప్రశ్నించే ధైర్యం వున్నవాడు ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నాయకులు పర్వతాలు, తిరుపతి రెడ్డి, శివ, రామ్ చందర్, రాజు నాయక్ పాల్గొన్నారు.



పార్టీ నుంచి పలువురి సస్పెన్షన్

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్

నవతెలంగాణ - తిమ్మాజిపేట



బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న పలువురిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ విలేకరుల సమావేశంలో తెలిపారు. మారేపల్లి గ్రామానికి చెందిన పార్టీ ఎంపీటీసీ సభ్యురాలు ఉమాదేవి, నాయకులు శ్రీరామ్, రమేష్, కోడుపర్తి మాజీ సర్పంచ్ ఉమాదేవి బాలస్వామి, తిమ్మాజిపేట చెందిన అశ్వక్‌లను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

ఇండియా కూటమి భాగస్వామి కాంగ్రెస్‌ను గెలిపించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రచారం



నవతెలంగాణ - అలంపూర్

ఇండియా కూటమి భాగస్వామి కాంగ్రెస్‌ని గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి. నరసింహ అన్నారు. నాయకులు అలంపూర్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బిజెపిని ఓడించాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికా రంలోకి వచ్చాక దళితులపై దాడులు, మత విభేదాలు పెరిగాయన్నారు. నీరం మోడీ వంటి వారు బ్యాంకులను దోచుకు వెళ్లారని, అంబానీల ఆస్తులు పెరిగాయని విమర్శించారు.బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లకు ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు.నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లురవిని అత్య ధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు సంబంధించిన కరప త్రాలను, పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమి టీ సభ్యుడు నాగరాజు,నాయకులు అయ్యప్ప, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలం ఓబులోని పల్లి గ్రామంలో గౌరవనీయులైన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నగారి ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి తరువాత ఉపాధి హామీ పనుల దగ్గరకి పోయి కూలీలకు ప్రతి ఒక్కరికి ఓటు వినియోగించుకోవాలని మరియు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 13వ తారీకున జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ 1వ నంబర్ పై ఉన్న కారు గుర్తుకు ఓటు వేసిఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌లి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో :-టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ చిన్న నాగన్న, నాయకులు ,యువకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీలో చేరిన జె.తిరుల్ రెడ్డి

- జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ.

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జె.తిరుమల్ రెడ్డి.. మాజీ ఉప సర్పంచ్ ములింటి సవారన్న జెడ్పీటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి అధ్వర్యంలో లిజెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఆర్టీసీ స్పెషల్ బస్సుల పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయరాదు

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి

జోగులాంబ గద్వాల : గద్వాల ఆర్టీసీ డిపో వారు ఎన్నికల సందర్భంగా హైదరాబాదు నుంచి గద్వాలకు నడిచే ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ప్రయాణికుల నుండి అదనపు చార్జీలు వసూలు చేయడం వెంటనే ఆపాలని ప్రయాణికులపై భారాలు వేయడం మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు.13వ తేదీన పోలింగ్ డే సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని బస్సుల సంఖ్యను పెంచాల్సింది పోయి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు పెంచకుండా స్పెషల్ బస్సుల పేరుతో 260 రూపాయలు ఉన్న బస్సు చార్జిని 320 రూపాయలు వసూలు చేస్తున్నారని ఒక్కో ప్రయాణికుని నుండి అదనంగా 60 రూపాయలు వసూలు చేస్తూ ప్రయాణికులపై అదనపు భారం వేస్తున్నారని తెలిపారు.గద్వాల డిపోకు చెందిన బస్సులను హైదరాబాదు నుండి నేరుగా కర్నూలు పంపిస్తున్నారని అలా పంపించడం వల్ల గద్వాల కు రావలసిన ప్రయాణికులకు డైరెక్ట్ బస్సులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయా ణికులు రద్దీ ఉన్న సమయంలో కూడా బస్సులు కర్నూలుకు ఎందుకు పంపిం చాల్సి వస్తుందని ప్రశ్నించారు.హైదరాబాదు నుండి రావలసిన బస్సులను కర్నూలుకు కాకుండా నేరుగా గద్వాలకు నడపాలని, స్పెషల్ బస్సుల పేరుతో అదనంగా వసూలు చేస్తున్న చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి

అలంపూర్: అలంపూర్ మండలం పరిధిలోని భీమవరం గ్రామంలో శనివారం వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో ఎస్వీఈపీ ఓటర్లకు అవగాహన నిర్వహించారు. ప్రతి ఓటరు ఎలాంటి ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవచ్చునని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అవసరమయ్యే సదుపాయాలు కల్పించబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ సునంద, ఆధాకర్ నాయుడు, మహిళా సంఘాల లీడర్లు, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

వైన్ షాపుల సీల్

ఆత్మకూరు: పట్టణంలో వివిధ ప్రాంతాలలో అమ్ముతున్న వైన్ షాపులను ఆత్మకూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల నిబంధనల ప్రకారం సాయంత్రం ఐదు గంటలు దాటిన తర్వాత వైన్ షాపులను సీల్ చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఏండి ఖదీర్, కానిస్టేబుల్ మహమ్మద్ పాష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లౌకిక ప్రజాతంత్ర హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలి

అమరచింత: ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కులను హరిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని పార్లమెంటు ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని సిపిఐ (ఎమ్మెల్) మాస్ లైన్ ప్రజాపంథా అమర చింత డివిజన్ కార్యదర్శి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో మతోన్మాద పాసిష్ఠ బిజెపిని, దాని మిత్రపక్షయాలను పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని డిమాండ్ చేస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని రెండవ వార్డులో కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రసాద్ మట్లాడారు. దేశభక్తి ముసుగును ధరించి బిజెపి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ అనేక విధాలుగా కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు దూచిపెడుతుందని ప్రసాద్ విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ ఎమ్మెల్ మాస్ లైన్ నాయకులు సి. రాజు, మండల కార్యదర్శి కె రాజన్న, పట్టణ కార్యదర్శి సామెల్, కురుమన్న, రామచందర్ జీ, భక్తి, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ- అమరచింత

పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం అమరచింత మండల పరిధిలోని కొంకనవాని పల్లెలో సీపీఐ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ముగింపు రోజున విస్తృతంగా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మల్లేష్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద పార్టీ బిజెపి ని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండి కూతుబ్, అంజి, బాలరాజు, వెంకటేష్, కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు భగవంతు రెడ్డి, శ్రీను,రాఘవేంద్ర,గోవర్ధన్,రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలన

నవతెలంగాణ-అమరచింత

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అమరచింత మున్సిపాలిటీలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు చేవాన్ సాంఘీయా బూటియా శనివారం రాత్రి 8:30 గంటలకు పరిశీలించారు. అమరచింతలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల లను పరిశీలించి పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికలను ప్రశాంతంగా జరిపించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని వసతులను కల్పించి ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంఈఓ భాస్కర్ సింగ్, ఆర్ ఐ. గోపాల్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బందికి 3వ విడత ర్యాండమైజేషన్



జోగులాంబ గద్వాల : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి. మే, 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాల్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గనికి సంబంధించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఏన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ అన్ లైన్ లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ నాగర్‌కర్నూల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, గద్వాల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమక్షంలో రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. గద్వాల్ , అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 594 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి గద్వాల్ నుండి 1456, అలంపూర్ 1400 పోలింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా నుండి ర్యాండమైజేషన్ లో ఎల్.డి. యం అయ్యప్ప రెడ్డి, ఈ.డి.యం శివ ,తదితరులు పాల్గొన్నారు.

గద్వాల గడ్డపై సరితమ్మ ఆధ్వర్యంలో రోడ్డు షో

- ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ ను గెలుపించుకుందాం
- డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఎక్సైజ్ ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- రైతు భరోసా ఆపిన ఘనత బీఆర్ఎస్ దే.
- జెడ్పీచైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజక వర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య
- బీజేపిని బొంద పెట్టి ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలి
- నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి హస్తం పెద ప్రజల నేస్తం
- ఏఐసిసి సెక్రెటరీ,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్
- సీని నిర్మాత బండ్ల గణేష్..



నవతెలంగాణ - ధరూర్

గద్వాల పట్టణంలోని నోబుల్ స్కూల్ నుంచి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి కి మద్దతుగా ప్రచార కార్యక్రమంలో భాగంగా గద్వాల జిల్లా కేంద్రంలో జెడ్పి చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్, రోడ్డు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపి అభ్యర్థి మల్లు రవి, ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, సీని నిర్మాత బండ్ల గణేష్,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ హాజరైనారు....పట్టణంలోని రోడ్డు షో కార్యక్రమం అనంతరం పాత బస్టాండ్ నందు వైఎస్ఆర్ చౌరస్తా నందు కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా అతిథులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ. విభజన హామీలు మరిచిన బిజెపిని బొందపెట్టి ప్రజాస్వామ్య పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవాలని రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం గద్వాల పట్టణంలో నిర్వహించిన రోడ్డు షో,కార్నర్ మీటింగ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేయడానికి కుట్రలు పన్నుతూ రాజ్యాంగాన్ని మర్చి రిజర్వేషన్లు తొలగించడానికి 400 సీట్లు అడుగుతుందని,అలాంటి పార్టీకి ఒక్క సీటు కూడా రాకుండా చూసే భాద్యత నడిగడ్డ ప్రజలదని గుర్తు చేశారు.పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ అభ్యర్థి మల్లు రవి గారికి అత్యధిక మెజారిటీతో గెలుపించాలని పిలుపునిచ్చారు. జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ ల గురించి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు గొంతు చించుకుంటున్నాయన్నారు. ,కేంద్రంలో ఉన్న బిజెపి ఒక్కొక్కరి ఖాతాలో జన్ దన్ యోజన్ కింద 15 లక్షలు వేస్తామని,రెండు కోట్ల ఉద్యోగలు ఇస్తామని నమ్మబలికిన బిజెపికి,3016 రూపాయల నిరుద్యోగ భృతి,డబుల్ బెడ్ రూం ఇల్లు, రైతు రుణమాఫీ చేయని బిఆర్ఎస్ పార్టీ కుడా దిగజారి కాంగ్రెస్ ని విమర్శించే స్థాయికి రావడం సిగ్గుచేటని సరితమ్మ అన్నారు

కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు

పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి

పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని,మెజారిటీ స్థానాల్లో గెలిచి సత్తా చాటుతామని కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్,గట్టు తిమ్మప్ప, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,గంజిపేట్ శంకర్,ధరూర్ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి,మధుసూదన్ బాబు,ఇసాక్, అమరావాయి కృష్ణారెడ్డి,నల్లారెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, ఆనంద్ గౌడ్, గట్టు కృష్ణమూర్తి కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, ,సిపిఐ ఆంజనేయులు, సిపిఎం వెంకటస్వామి, కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

పేదలకు అండ కాంగ్రెస్ ప్రభుత్వం

ఏఐసిసి కార్యదర్శి,

మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండ ని 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి కే దక్కిందని చెప్పారు, ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త భేషజాలకు పోకుండా కలిసికట్టుగా పని చేసి మల్లు రవికి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.



బాధ్యతగా విధులు నిర్వహించాలి : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

13వ తేదీన జరుగబోయే పార్లమెంటు ఎన్నికలలో సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించి ఏలాంటీ అవాంచ నీయ సంఘటనలు జరుగకుండా చూడాలి,పోలింగ్ కేంద్రాల వద్ద ఏ చిన్న సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత పోలీస్ ఉన్నతాధికారులకు తెలియజేయాలనీ, ఎన్నికల రోజు పోలీస్ సిబ్బంది పాటించాల్సిన జాగ్రత్తల పై శిక్షణ కానిస్టేబుల్ అభ్యర్థులకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ రితి రాజ్ 13 వ తేది నాడు జరగబోయే పార్లమెంటు ఎన్నికల లో పోల్లింగ్ కేంద్రాల వద్ద విధులు కేటాయించిన శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ అప్రమత్తంగా ఉంటూ బాధ్యత తో విధులు నిర్వహించాలని, ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలనీ జిల్లా ఎస్పీ రితి రాజ్ శిక్షణ కానిస్టేబుల్స్ కు సూచించారు.ఎర్రవల్లి 10%ప్త్ర% బెటాలియన్ లో శిక్షణ పొందుతున్న ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్ కు 13 వ తేదిన జరగబోయే ఎన్నికల సందర్భంగా విధులలో ఉన్న చోట ఎన్నికల నియమావళిని పాటించి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఈ రోజు జిల్లా ఎస్పీ గారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఐ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రతి ఒక్కరిని పద్ధతిలో పోలింగ్ కేంద్రం లోకి ఒక్కొక్కరిని మాత్రమే అనుమతించాలని సూచించారు. పోలింగ్ బూత్ లోకి బూత్ ఎన్నికల అధికారి పిలిస్తే మాత్రమే వెళ్లాలి లేదంటే వెళ్ళకూడదు అని , ప్రిసైడింగ్ ఆఫీసర్ సలహాల మేరకు నడుచుకోవాలి, క్యూ ఏర్పాట్లు సరిగ్గా నిర్వహించాలి ఓటర్లను గుంపులుగా రావటానికి అనుమతి ఇవ్వకూడదనీ అన్నారు.సాయంత్రము 06గంటల తరువాత ఎవ్వరినీ లోపలికి పంపకూడదు అని, ఒక వేళ అప్పటికే ఓటర్లు లైన్ లో ఉంటె పోలింగ్ అధికారి వారికి స్లిప్స్ అందిం చడం జరుగుతుంది వారిని మాత్రమే అనుమతించాలని సూచించారు. డ్యూటీ స్థలాన్ని అత్యవసరమైన పరిస్థితులో తప్ప వదిలి వెళ్లకూడదు. పోలింగ్ బూత్ లోకి మంట కలిగించు వస్తువులను అనుమతించరాదని సూచించారు. ఎవరికైనా పోలింగ్ కేంద్రం వద్ద శాంతి భద్రతలకు సంబంధించిన సమస్య ఉందని భావిస్తే వెంటనే రూట్ మొబైల్ ఇంచార్జి అధికారికి సమచారం అందించాలని వారు వెంటనే అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఇంక అవసరం అనుకుంటే లోకాల్ ఎస్సై కి సమచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో 10వ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య గారు, సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, ఆలంపూర్ సి.ఐ రవి బాబు, ఆర్. ఐ లు, ఇతర పో0లీస్ సిబ్బంది, శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఐజలో భారీ ర్యాలీ

- ముఖ్య అతిధులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- జనసంద్రమైన ఐజ పట్టణం



నవతెలంగాణ - అయిజ

అయిజ మున్సిపాలిటీ కేంద్రం లో ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసన సభ్యులైన డాక్టర్ సంపత్ కుమార్ అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించబడింది.ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పేరుతో దగా చేసిన కేసీఆర్ కుటుంబాన్ని ఈరోజు బొంద పెట్టి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని సాధించుకున్నామన్నారు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 500 కే గ్యాస్ సిలిండర్, 2500 పెన్షన్ , ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇల్లు, యువతకు ఉద్యోగాలు మహిళలకు వడ్డీ లేని రుణాలు లాంటి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి తెలంగాణ ప్రజల విలువలను పెంచిందన్నారు. తెలంగాణ ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకుంటే గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేసి ఈరోజు అప్పుల పాలు చేసిందన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని అన్ని వర్గాల రాష్ట్ర ప్రజలకు ఆర్థికపరమైన అభివృద్ధి జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వాన ప్రభుత్వం ఏర్పడిందని కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే గనుక ఎవ్వరు అధైర్య పడకుండా మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మల్లు రవి గారి హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ముఖ్య అతిథులైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ....పదేళ్లుగా పాలించిన బిజెపి ప్రభుత్వం అవినీతి పాలన చేసిందని కుల మతాల మధ్య చిచ్చులు పెట్టి విద్వేషాలు రేపుతూ కలహాలను పుట్టిస్తున్నారని ఆరోపించారు రాజ్యాంగం కల్పించిన మాట్లాడే హక్కును కూడా కాలరాచి ఈరోజు మీడియా మొత్తాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకొని కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు .పార్లమెంట్లో రాహుల్ గాంధీ అవినీతిపై ప్రశ్నిస్తే ఆయన్ను సస్పెండ్ చేయించి జైల్లో పెట్టే ప్రయత్నం చేస్తే న్యాయస్థానం ఆయన్ను నిజాయి తీపరునిగా పరిగణించి న్యాయం చేసిందన్నారు.ప్రజల న్యాయం కోసం ఈరోజు రాహుల్ గాంధీ 6 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల పక్షాన నిలిచారు కనుక కేంద్రంలో రాహుల్ ప్రభుత్వమే ఏర్పడుతుందని ఆయన మాట్లాడారు .కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిన ఐదు గ్యారెంటీలతో దేశ ప్రజల అభివృద్ధికి పెద్దపీట వేసిందని కొనియాడారు. మన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి అయిన మల్లు రవి 40 సంవత్సరాల రాజకీయ జీవితాన్ని ప్రజలకు అంకితం చేశాడని ప్రజల అభివృద్ధి ఊపిరిగా వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వ్యక్తి అన్నారు.కనక ప్రతి కాంగ్రెస్ అభ్యర్థి అయిన మల్లు రవి హస్తం గుర్తుపై మీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి ఆచారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జయన్న ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిలేటి, ,జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు పాండురంగ, కౌన్సిలర్ రాణమ్మ ,నాయకులు దేవ బండ లక్ష్మన్న, పట్టణ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి నాయకులు సుందరాజు తదితరులు పెద్ద సంఖ్యలో మండల పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ అందించిన ఘనత కేసీఆర్

- ఆరు గ్యారెంటీలను వారంటీ లేని పథకం మాత్రమే
- అన్ని కుల మతాలను అభివృద్ధి కోసం చేస్తున్న నాయకుడు కేసీఆర్
- కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దు
- కారు గుర్తుకు ఓటు వేద్దాం గద్వాలను మరింత అభివృద్ధి చేసుకుందా



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రములో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి ,ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ధరూర్ మండల కేంద్రంలో ఉపాధి కూలీలు తో ఎమ్మెల్యే సతీమణి కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ... పదేళ్లలో కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంతో పాటు ప్రతి గ్రామాలు అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. గ్రామాలల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే గ్రామంలో సరైన సదుపాయాలు లేక ప్రజలు ఎన్నో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఎదుర్కొనే పరిస్థితి ప్రస్తుతం గ్రామాలలో మనకు కనిపిస్తుందన్నారు. రైతులకు కూడా సరైన సమయంలో నీళ్ల లేక కరెంటు లేక ఏదో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదు మళ్లీ ఎంపీ ఎన్నికల్లో ప్రజలకు మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ మీ ముందుకు వస్తున్నారు కావున వారికి తగిన బుద్ధి చెప్పాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.మన బతుకులు బాగుపడాలంటే మళ్ళీ కెసిఆర్ నాయ కత్వం రావాలి కాబట్టి పార్లమెంటులో మన గొంతుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి మన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి గెలిపిస్తే భవిష్యత్తులో మన బతుకులు బాగుపడతాయి మన పిల్లల భవిష్యత్తును కూడా తీర్చిదిగడానికి అవకాశం కలుగు తుం దని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోసపు రోవ త మాటలు చెప్పి అధికా రంలోకి రావడం జరిగి ఒది.ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపెట్టి మాయమాటలు చెప్పి ఏ ఒక్క గ్యారెంటీన్ కూడా అమలు చేయలేక ప్రభుత్వం విఫలం చెందింది. త్వరలోనే జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మే 13వ తేదీ నాడు కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దౌలన్న, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డి.వై రామన్న, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామేశ్వరమ్మ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

- ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌ని గెలిపిద్దాం
- గద్వాల ను మరింత అభివృద్ధి చేసుకుందాం



గట్టు: మండలం మాచర్ల గ్రామంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాను సారం మాచర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని నేటికి ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదు.ఇలాంటి ఎన్నో మాయ మాటలు చెప్పి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టుకున్నది. సీఎం రేవంత్ రెడ్డి ఏనాడు కూడా అధికారులతో సమక్షా సమావేశంలో నిర్వహించలేకపోయారు. కేవలం ఢిల్లీ నాయకుల తో శభాష్గిరి కోసం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకునే పని మాత్రమే బిజెపి పార్టీ దేవుడు పేరుతో రాజకీయం చేస్తూ మతాల పేరుతో కులాల పేరుతో ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో చిచ్చులు పెడుతున్నారు. కేంద్రంలో మోడీ పదేళ్లలో పరిపాలించడం జరిగింది. ఏనాడు కూడా తెలంగాణ రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు.ఈ నెల 13వ తేదీ నాడు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తు పైన ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ది రామప్ప గట్టు మండల టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అలీ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సురేష్ రాజు గౌడ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ వార్డ్ మెంబర్స్ వెంకటేష్ మురళి కృష్ణ గౌడ్ మౌలాలి హుస్సేన్ గట్టు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనంద్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బుడకల ప్రకాష్ ఇంజన్న గౌడ్ జంగిటి తిమ్మప్ప టి ఆంజనేయులు ఏ నర్సింలు ఏ అయ్యప్ప విజయ్ గౌడు ఎండి మైబు టి ప్రసాద్ ఎండి షేక్షా గుర్రం బాయ్ అనుమంతు గుడేలి మహేశు గుడేలి గణేష్ జంగిటి భీమేష్ ఎస్ శివకుమార్ ఏ రాజారత్నం దేబండ మారెప్ప వాగుల కురువ జమ్మన్న శేఖర గజ్జి విరేష్ కురవంజి నరసింహులు ఎండి తాహేర్ ఎక్లాస్పురం కృష్ణ ఏ ప్రవీణ్ గుర్రం బాయ్ ఏసు యూత్ సభ్యులుపాల్గొన్నారు

దేశాన్ని మోడీ అమిత్ షా సర్వనాశనం చేస్తున్నారు: సీపీఐ

నవతెలంగాణ వనపర్తి రూరల్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సిపిఐ కాంగ్రెస్ శ్రేణులు వనపర్తి పట్టణంలోని గాంధీ నగర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జే రమేష్ గోపాలకృష్ణ మాట్లాడుతూ మోడీ అమిత్ షా ఇద్దరు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని భారతదేశ ప్రధాని మోడీ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని నరేంద్ర మోడీకి జోడిగా అమిత్ షా ఇద్దరి కలిసి దేశ సంపదను కొల్లగొట్టిన కేడిలని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు చిన్న కురుమయ్య చంద్రశేఖర్ అశోక్ నజీర్ రాంబాబు కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసి కృష్ణ 27 కౌన్సిలర్ సత్యం సాగర్ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ కేంద్రాలను పరిశీలన

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ కేంద్రాలను శనివారం రాత్రి ఎన్నికల పరిశీలకులు షవావంగ్ గ్యాహో భూటియా పరిశీలించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సెక్టోరియల్ ఆఫీసర్ ధర్మరాజు, వివిధ పోలింగ్ బూతుల బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు బందోబస్తు

వనపర్తి రూరల్ : లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత చేయడం జరిగిందని ఎన్నికలు శాంతియుత వాతావ రణం లో నిర్వహించడానికి 123 3 జిల్లా కేంద్ర పోలీస్ పథకాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగిందని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి తెలిపారు పోలీస్ కార్యాల యంలో ఏర్పాటు చసిన జిల్లా పోలీస్మె మాటాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్‌సభ ఎన్నికలనూ ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆమె తెలిపారు.



హజ్‌కు వెళ్తున్న వ్యక్తికి సన్మానం

నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్‌గా పనిచేస్తున్న మక్బూల్ హజ్‌కు వెళ్తున్న సందర్భంగా ముస్లీంలు ఆయనకు ఘనంగా శాలువాలతో పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మక్కా మదీనాలో ప్రార్థన సమయంలో తమ గ్రామస్తులకు దువాలలో గుర్తుచేయాలని సూచించారు. మక్కా మదీనా వెళ్ళటం చాలా అదృష్టం కావాలని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామస్తులకు డాక్టర్ మక్బుల్ మాట్లాడుతూ మక్కా మదీనాలో జరిగే హజ్ ప్రార్థన సమయంలో ప్రతి ఒక్కరికి గుర్తు చేసి దువా చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ముత్తైదువులకు గాజుల పంపిణీ

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా వాసవి, వనిత క్లబ్ కార్యదర్శులు కల్వాల ప్రసన్న కిషోర్ దంపతుల పెళ్లిరోజున వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శనివారం అమ్మవారి పల్లకి సేవ అనంతరం బ్రాహ్మణులు గురాచారి, పవన్ జోషిలకు గొడుగు, శైలజమ్మకు వస్త్రాలు అలాగే ఆర్యవైశ్య మహిళలకు ముత్తైదు పసుపు, కుంకుమ, గాజుల పంపిణీ చేశారు. అక్షయ తృతీయ రోజున ఇలా ఇవ్వడం వలన మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్త, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భాస్కర్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పాలుట్ల బాలరాజ్, కార్యదర్శి కిషోర్, మనసాని వెంకటేష్, నాగరాజు, కొండ విజయ్, నరేష్, రంజిత్, కిరణ్, శ్రీనివాస్, గురుస్వామి, ప్రదీప్, నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షులు మనసాని సరళ, పద్మ లావణ్య, పద్మజ, త్రివేణి, సరిత, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ ప్రాంతం కోసం దువా చేయండి



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నుండి పవిత్ర హజ్ యాత్రకు వెళ్తున్న మక్తల్ పట్టణానికి చెందిన హజ్ యాత్రికులు నూరుద్దీన్, కరమతుల్లాబేగ్, వెల్డర్ జహంగీర్, జహీద్ అలీకి మన మక్తల్ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హజ్ యాత్రికులను సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమానానికి పుట్టినిల్లు అన్నారు. హజ్ యాత్రలో మక్తల్ ప్రాంతం బాగుకోసం దువా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మక్తల్ టౌన్ అధ్యక్షుడు రవి కుమార్, మక్తల్ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గున్నారు.

మతోన్మాద ఆర్ఎస్ఎస్, బీజేపీలను ఓడించండి

నవతెలంగాణ - ఊట్కూర్

మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్‌డీఏ కూటమిని ఓడించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు చెన్నప్ప అన్నారు. మండల కేంద్రంలోని ఎంకాంపేట్ ఏరియాలో ఎంపీ ఎన్నికల సందర్భంగా కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఆకలి, నిరుద్యోగం, ధరల పెరుగుదల, మహిళలు దళితులపై దాడులు మాట్లాడకుండా కేవలం మతం పేరుతో బీజేపీ ఓట్లు అడుతుంది. కాబట్టి బీజేపీని ఓడించాలన్నారు. అభ్యర్థులు ఓట్లు అడగడానికి వచ్చినపుడు మన సమస్యలపై నిలదీయాలని, మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్న బీజేపీని ఓడించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు తనిఖీల్లో రూ.7 లక్షల స్వాధీనం



నవతెలంగాణ - నర్వ

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నర్వ మండల కేంద్రం నందు చేపడుతున్న వాహన తనిఖీల్లో నర్వ మండల పోలీసులు శుక్రవారం రాత్రి భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. నర్వ పోలీసులు, ఎస్ఎస్‌టీ టీవమ్ ఇన్‌ఛార్జీ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీలు చేస్తుండగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన పవన్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి అను వ్యక్తి నుంచి రూ.7లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై కురుమయ్య తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తరలిస్తున్న పవన్ రెడ్డి నుండి డబ్బులను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

వంశీచంద్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలి



నవతెలంగాణ - ఊట్కూర్

మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మైనార్టీ ముస్లింల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కోసం ఎంపీగా చల్ల వంశీచద్ రెడ్డిని ఓట్లు వేసి గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలకు బై పర్ కెషన్ చేయ్యాలన్నారు. గ్రామంలో రోడ్లు సరిగా లేవని, యువత నిరుద్యోగులు ఎక్కువ శాతం ఉన్నారన్నారు. వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ పథకాలలో మైనార్టీలకు కొంత ఎక్కువ శాతం కేటాయించాలన్నారు. ఆహేఫ్ కాఫ్ భూములుపై సర్వే చేయాలని ప్రభుత్వ ఆస్పత్రిలో సరిగా సౌకర్యం లేవని తదితర సమస్యలపై మాట్లాడి ఎమ్మెల్యేకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అయిపోయిన తర్వాత తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను తన వంతు పరిష్కారం చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జలంధర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, మణెమ్మ, సత్య నారాయణ రెడ్డి, ఎల్కోటి, లక్ష్మీకాంత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, జగదీష్ గౌడ్, కాల్వల్ సామి, కుర్షిద్, సహెబ్, నాసిర్ ఖాన్, మాజీ వార్డ్ మెంబర్ సమీ జలాల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీలు గడ్డ మన్సూర్, అన్వర్, మక్బూల్, అబ్దుల్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక..

మండల పరిధిలోని ఓబ్లాపూర్ గ్రామ సర్పంచ్ శంకరమ్మ భర్త తిమ్మయ్య మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కనకప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జలంధర్ రెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి, ఎల్కోటి జనార్ధన్ రెడ్డి, మణెమ్మ, జలాల్, మాజీ వార్డ్ నెంబర్ సామీ, చందాపురం రవికుమార్, మోట్కూర్ మోహన్ రెడ్డి, రవి ప్రసాద్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చల్లా వంశీ చంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

నవతెలంగాణ - మక్తల్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శనివారం మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్ మండలం ధాసర్ దొడ్డి గ్రామంలో హర్ ఘావ్ - ఏక్ గంటే కార్యక్రమంలో భాగంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ముఖ్యఅతిథిగా పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామ పెద్దలను గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి ఉన్న ముఖ్యమైన సమస్యల్లో భాగంగా మొట్టమొదట బీటీ రోడ్డు సమస్యను తీరుస్తామన్నారు. అదేవిధంగా మిగతా సమస్యల పరిష్కార మార్గాలను తప్పకుండా చూస్తామన్నారు.



నేటితో ప్రచారానికి తెర

- రాష్ట్రమంతటా 13న పోలింగ్
- దేశ వ్యాప్తంగా జూన్ 4న ఓట్ల లెక్కింపు
- జనజాతర సభల్లో పాల్గొన్న రాహుల్, ప్రియాంక
- రాష్ట్రంలో తొమ్మిది సభల్లో పాల్గొన్న ప్రధాన నరేంద్ర మోడీ
- పదహారు రోజుల పాటు బస్సు యాత్ర చేసిన మాజీ సీఎం కేసీఆర్
- ప్రచారంలో విస్తృతంగా తిట్లు, విమర్శలు

నవ తెలంగాణ - నర్వ

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచార పర్వం ముగిసింది. ఎన్నికల షెడ్యూల్ మొదలైనప్పటి నుంచి హోరెత్తిన ప్రచారం.. శనివారం సాయంత్రం 5గంటలతో ముగిసింది. ఈ నెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో.. అందరి దృష్టి ఇప్పుడు పోలింగ్ మీద ఉన్నది. యావత్ తెలంగాణ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల్లోనూ త్రిముఖ పోటీ నడుస్తున్న నేపథ్యంలో.. ప్రజలు ఈ ఎన్నికల్లో ఏ పార్టీవైపు మొగ్గు చూపుతారన్నది ఇప్పుడు ఉత్కంఠ రేకెత్తిస్తోంది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల పర్వం కీలక ఘట్టానికి చేరుకుంది. ఇన్ని రోజులు హోరెత్తించిన మైకులన్ని ఒక్కసారిగా మూగబోయాయి. నెల రోజులుగా గల్లీలన్ని ప్రచార రథాలతో, పార్టీల పాటలతో, నేతల ప్రసంగాలతో మారుమోగిపోగా ప్రచారం ముగిసిపోవటంతో ఒక్కసారిగా ప్రశాంతంగా మారిపోయాయి. పల్లెలు, పట్టణాల్లోని వాతావరణమంతా ఎడతెరపిలేకుండా కురిసిన జోరు వాన వెలిస్తే ఎలా ఉంటుందో అలా మారిపోయింది. ఇక 13న జరుగనున్న పోలింగ్ కోసం ప్రతి ఒక్కరు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ నెల రోజులు జోరుగా ప్రచారం నిర్వహించాయి. తెలంగాణలో జనజాతర సభల్లో రాహుల్, ప్రియాంక, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రమంతా సభలు, సమావేశాలతో ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రసంగాలతో రాష్ట్రాన్ని చుట్టేశారు. మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కూడా పదహారు రోజుల పాటు బస్సు యాత్ర, రోడ్ షోలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో తొమ్మిది సభల్లో



పాల్గొన్న ప్రధాని మోదీ, ఆపార్టీ జాతీయ నాయకులు అమిత్ షా, జేపినడ్డాలతో సైతం రాష్ట్ర మంతా ప్రచారంతో చుట్టేశారు. నారాయణపేట జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని నియోకవర్గాల్లోనూ ఒక్కోరోజు ఒక్కో పార్టీకి చెందిన ముఖ్య నాయకులు సభల్లో పాల్గొంటూ ప్రచారం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్రంలో అమలు చేస్తున్న 6 గ్యారెంటీ పథకాలు, 120 రోజుల్లో చేసిన అభివృద్ధితోపాటు రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను పార్లమెంటు ఎన్నికల్లో గెలుపుకు అస్త్రాలుగా ఉపయోగిస్తూ ప్రజలకు పథకాల గురించి వివరిస్తూ గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కూడా గట్టిగానే గెలుపు కోసం కృషి చేశాయి. రాష్ట్రంలోని ముఖ్య నేతలతో పాటు ఢిల్లీ అగ్రనేతలంతా జిల్లాలోని నియోజకవర్గాలకు క్యూ కట్టారు. బీజేపీ తరఫున కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ముఖ్య నాయకులు అమిత్ షా, జేపీ నడ్డా, ఈటల రాజేందర్‌తో పాటు ఇతర ముఖ్య నాయకులు జిల్లా మొత్తం తిరుగుతూ కమలం పార్టీ ఎత్తుకున్న బీసీ మంత్రాన్ని గట్టిగానే పటించారు. ఇక అధికార పార్టీ నేతలు కూడా ఢిల్లీ నుంచే కాకుండా పక్క రాష్ట్రమైన కర్ణాటక నుంచి కూడా పెద్ద ఎత్తున క్యూ కట్టారు. ప్రియాంకతోపాటు డీకే.శివకుమార్ జోరుగా ప్రచారం చేశారు. మొత్తంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల తూటారు, విమర్శలు ప్రతివిమర్శలు, సవాళ్ల ప్రతిసవాళ్లతో పోటాపోటీగా ప్రచారం రసవత్తరంగా సాగింది. అయితే ఈ ఎన్నికల్లో జిల్లాలో పోటీ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్యలోనే గట్టిగా నెలకొననున్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు అంతా బాగానే ఉంది కానీ.. ఇన్ని రోజులు ఒక లెక్క ఈ రెండు రోజులు ఒక లెక్క అన్నట్టుగా పరిస్థితులు ఉండనున్నాయి. ఇప్పటి నుంచి పోలింగ్ పూర్తయ్యేవరకు సమీకరణాలు వేరేలా ఉంటాయి.

ఇప్పటివరకు పోటాపోటీగా ప్రచారాలు జరిపి ఓటర్లను ఆకర్షించేందుకు కృషి చేసిన రాజకీయ పార్టీలు ఇప్పుడు మాత్రం వారిని ప్రసన్నం చేసుకునేందుకు వాళ్ల దగ్గరున్న చివరి అస్త్రాలను ప్రయోగించనున్నాయి. నగదు, మద్యం, గిఫ్టులు ఇలా రకరకాల తాయిలాలను గుట్టు చప్పుడు కాకుండా నేతలు సమర్పించుకోనున్నారు. మూడవ కంటికి ఏమాత్రం కనిపించకుండా చాటుగా డబ్బు చేతులు మారుతూ నేతల తలరాతను రాత్రికి రాత్రే మార్చే అవకాశం ఉంది. అయితే నగదు, మద్యం ప్రవాహాన్ని అరికట్టేందుకు పోలీసులు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ ప్రత్యేక నిఘా పెట్టారు. అయినప్పటికీ కూడా చాప కింద నీరుగా పంపకాల కార్యక్రమం నడుస్తూనే ఉంటుంది. వాళ్ల వీళ్ల మీద, వీళ్ల వాళ్ల మీద ఆరోపణలు చేసుకుంటూ మొత్తానికి చేరాల్సింది. చేరాల్సిన చోటికి చేర్చే ప్రయత్నాలు మాత్రం గట్టిగానే చేసే అవకాశం ఉంది.

పేట జిల్లా ఉంటుందా? ఊడుతుందా ? మాజీ ఎమ్మెల్యే

నవ తెలంగాణ- నారాయణపట రూరల్

నారాయణపేట జిల్లా కేంద్రానికి మొట్టమొదటిసారిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం హాజరై పేట జిల్లాకు ఎలాంటి వాగ్దానాలు చేయకపోవడం ఏంటని, పసలేని మాటలు మాట్లాడడం విడ్డూరంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్.రెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో ఆరోపించారు. 2014లో ఎస్ఆర్. రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో బీజేపీ అధికారంలోకి వస్తే జాతీయ హోదా కల్పిస్తామని నాడు వాగ్దానం చేశారని, అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడిచినను ఇదివరకు వాగ్దానాలు మర్చిపోయారని ఎద్దేవా చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారన్న ప్రజల్లో ఆనందం ఎన్నో వరాలు ప్రకటిస్తారని సంతోషం ఉన్న ప్రజలకు నిరాశ ఎదురైందని అన్నారు. ప్రధానమంత్రి ఒక్క వాగ్దానం కూడా చేయలేదని అన్నారు. కేవలం ఎన్నికల స్టంట్ కోసం వచ్చారని జిల్లాకు ఒరగబెట్టేది ఏమీ లేదని అన్నారు. మరికల్ నుండి రామ సముద్రం వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నడు రోడ్డు విస్తరణ కోసం ఎన్నో ఉత్తరాలు ఇచ్చామని, నారాయణపేట బీజేపీ నాయకులు కృష్ణ - వికారాబాద్ రైల్వే లైన్ వస్తుందని జబ్బలు గుద్దుకొని డబ్బాలో గిలకరాలు వేసి ఊపినట్టు అరవడం తప్ప ప్రధానితో కృష్ణా వికారాబాద్ రైలు గురించి ఎందుకు చెప్పించలేదన్నారు. కేవలం రెచ్చగొట్టే ప్రసంగాలు చేసి ప్రజలలో శాంతిభద్రతాలకు ఆటంకం కలిగే ప్రసంగాలు చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. జిల్లాకు ఒక సైనిక్ స్కూల్ ఉండాలి సైనిక్ స్కూల్ కూడా ప్రకటించలేదని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు గుంజుకోవడం తప్ప బీజేపీకి వేరే మార్గం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బహిరంగ సభకు హాజరై నారాయణపేట జిల్లా ఉంటుందా లేదా అని ప్రస్తావన ప్రస్తావించలేదన్నారు. నారాయణపేట జిల్లాను ఎత్తివేస్తున్నట్లు ప్రజలలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అది తెలుపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉగాది వరకు కోటకొండ, కానుకుర్తి, గార్లపాడు గ్రామాలను మండల కేంద్రాలుగా ప్రకటిస్తామని కాంగ్రెస్ ఎన్నికల సందర్భంలో వాగ్దానాలు చేసిందని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇదివరకు అతిగతి లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా మండలాలపై ఇదివరకు ఎలాంటి ప్రస్తావన చేయలేదని మండలాలుగా వెంటనే ప్రకటించాలని కోరారు. ఒకవేళ మండలాలుగా ప్రకటించకపోతే నారాయణపేట జిల్లాను ఎత్తివేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

24గంటలలో మండలాలుగా ఏర్పాటు చేస్తామని ప్రకటించాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకోసం ఆపినట్లు అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు అని చెప్పి ఎన్నికలలో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూడా ఇదివరకు పథకాల జోలికి వెళ్లడం లేదన్నారు. 13న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఢిల్లీలో జై తెలంగాణ వినిపించాలంటే మన్నే శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే ఢిల్లీలో జిల్లా కోసం సైనిక్ స్కూల్ కోసం కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ కోసం పోరాడుతారన్నారు.



వికలాంగుల సంక్షేమన్ని పట్టించుకోలేని బీజేపీని ఓడించండి



నవ తెలంగాణ - నారాయణపేట రూరల్

వికలాంగుల సంక్షేమం పట్టించుకోని బీజేపీ అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నారాయణపేట జిల్లా కమిటీ పిలుపునిస్తుంది. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు కే.కాశప్ప మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేయాలని కుట్రలు చేస్తుందని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వికలాంగులపై దాడులు, మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందింది. కేంద్ర ప్రభుత్వం 2011 నుండి వికలాంగులకు 300 రూపాయలే పెన్షన్ ఇస్తుండి. ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాంగుల పెన్షన్ 5000లకు పెంచడం లేదు. కరోనా సమయంలో 1000 రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పి కేవలం 10 లక్షల మందికే ఇచ్చి చేతులు దులుపుకుంది. ఇప్పటికి 2016 ఆర్‌పీడీ చట్టానికి కమిషనర్ ను నియమించలేదు. నేషనల్ ట్రస్ట్‌కు చైర్మన్ నియమించలేదు. 9 నేషనల్ ఇన్స్టిట్యూట్‌ను 4 సంస్థలుగా విలీనం చేయాలనీ నిర్ణయం చేసింది. నేషనల్ ఇన్స్టిట్యూట్స్‌లలో కొత్త నియమ కాలు చేయడం లేదు. 2016 ఆర్‌పీడబ్ల్యూడీ చట్టంలోని సెక్షన్ 89,92,93లను రద్దు చేయాలనీ నిర్ణయం చేస్తే ఎన్‌పీఆర్‌డీ పోరాటాల ఫలితంగా వెనక్కి తగ్గింది. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు మినహాయింపు చేయాలనీ నిర్ణయం చేస్తే కోర్ట్ తీర్పుతో వెనక్కి తగ్గింది. ఎంపీ నిధులలో వికలాంగులకు కేటాయించిన నిధులు ఖర్చు చేయలేదు. కేంద్ర ప్రభుత్వ రంగా సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయడం లేదు. రైల్వేలో రాయితీ పాసులు రద్దు చేయడానికి కుట్రలు చేస్తుంది. దేశ వ్యాపితంగా జిల్లా కేంద్రాల్లో మానసిక వికలాంగులకు హెూమ్స్ నిర్మించాలని 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టంలో ఉంది కానీ అమలు చేయలేదు. హైదరాబాద్ నగరంలో ఉన్న ఆరంఘర్‌లోని మానసిక వికలాంగుల కేంద్రం ఎత్తివేతకు ప్రయత్నం. 2016 ఆర్‌పీడబ్ల్యూడీ, 2017 మానసిక వికలాంగుల చట్టం, నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసి వంటి చట్టాలు అమలు పట్ల పర్యవేక్షణ లేదు, తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులు, వారి సహాయకులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని చట్టంలో ఎందుకు అమలు చేయడం లేదు. ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తే వికలాంగులపై వివక్ష తొలగించడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16ను సవరించడం జరుగుతుంది. స్థానిక సంస్థలలో వికలాంగులకు రిజర్వేషన్లు అమలుచేయడం జరుగుతుంది. బ్రెయిలీ స్క్రిప్ట్, సైన్ లాంగ్వేజ్‌లను అధికారిక బాషాలుగా గుర్తించి వాటి అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వికలాంగుల హక్కుల చట్టం 2016ను సంపూర్ణంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయడానికి అవసరమైన చర్యలుతీసుకోవడం, ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో వికలాంగులకు సామాజిక భద్రత, సంరక్షణ కోసం ప్రత్యేక పథకాలు రూపొందించడం జరుగుతుంది. అంగ వైకల్యం ఉన్న విద్యార్థులకి మెరుగైన విద్యను, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకి చదువు చెప్పేం దుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అందుకే వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన ఇండియా కూటమిని బలపర్చాల్సిన అవసరం ఉంది. పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీ చందు రెడ్డి గెలిపించాలని ఎన్‌పీఆర్‌డీ నారాయణ పేట జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ సంఘం నారాయణపేట సంఘం జిల్లా అధ్యక్షులు ఖతాల్ నారాయణపేట టౌన్ కోశాధికారి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మరికల్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ర్యాలీ



- పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికీ ఓటు వేయ్యాలి
- శనివారానికి ముగిసిన ఎన్నికల ప్రచారం

మరికల్ : మండలం కేంద్రంలో పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పలు వార్డులలో భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. శనివారము ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బ్యాండ్ బాజమ్రీలతో ప్రతి వార్డుల్లోని ప్రతి ఇంటికి వెళ్లి మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీ చంద్ రెడ్డికి తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఓటర్లను, ప్రజలను కార్యకర్తలు కోరారు. మరికల్ మండల కేంద్రంలోని హనుమాన్వాడ, కురువ గేరి, గుండె గేరి, హరిజన వాడ, దత్త నగర్, టీచర్ కాలిని, బీసీ కాలనీ, వీధులలో వివిధ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి తమ ఓటు కాంగ్రెస్ పార్టీకే వేయాలంటూ ప్రజలను కార్యకర్తలు కలిశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హరీష్, బి.వీరన్న, గొల్ల కృష్ణయ్య, 449 భూభాధితులు బసాయపల్లి మల్లేష్, సుదర్శన్, అజ్జకొల్లి సాయప్ప, పెద్ద ఎంకమ్మ వాళ్ళ బొంత రాములు, మరికల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటి కొండ ఆంజనేయులు, మండల నాయకులు జె.మల్లయ్య, ట్రైసన్ రఘు, జి.గోవర్ధన్, కే.మహేష్, కే.నాగరాజు, కేడిఆర్ రాము, రామకృష్ణారెడ్డి, ఎల్.రాములు, రామన్ గౌడ్, రాజు, చెన్నయ్య ,రాఘవేంద్ర, పి.రఘు, మండల మహిళా సీనియర్ నాయకురాలు వినితమ్మ, చకలి నారాయణ, రామకృష్ణ, మండల పరిధిలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారము చివరి రోజు ప్రచారం కావడంతో ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు.

రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను పాటించాలి

నవతెలంగాణ-నారాయణపేట రూరల్

రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం వరకు ఎన్నికల ప్రచారానికి తెర పడిందని, ఇక సభలు, సమావేశాలు నిర్వహించరాదని, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఎవరైనా మద్యం, డబ్బు, గిఫ్టులు ఇచ్చినట్లు పక్కా సమాచారం ఉంటే జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం, సీ-విజిల్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ప్రక్రియలో రాజకీయ పార్టీల నాయకులను భాగస్వామ్యం చేయాలనే ఆదేశాల మేరకు ఈవీఎం రాండమైజేషన్ తో మొదలు కొని, స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు కేటాయించి, పోలింగ్ అనంతరం ఈవీఎంలను మహబూబ్‌నగర్‌లోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచే వరకు రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలోనే ఎంతో పారదర్శకంగా చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ప్రొసీడింగ్ అధికారి రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లకు ఎన్ని ఓట్లు పోలయ్యాయి? పోలింగ్ శాతం వివరాలతో ఒక ధ్రువీకరణ పత్రం ఇస్తారని, మళ్ళీ ఓట్ల లెక్కింపు రోజు(జూన్ 4)న ఆ పత్రంతో పార్టీల నాయకులు కౌటింగ్ కేంద్రానికి వస్తే వాళ్ళ సమక్షంలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం



ఉదయం 7 గంటలకు జిల్లా కేంద్రం సమీపంలో గల శ్రీ దత్త బృందావన్ వీఈడీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ నుంచి ఈవీఎం, వీవీ ప్యాట్ మిషన్లను రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలోనే బయటికి తీసి డిస్ట్రిబ్యూట్ కేంద్రం వద్ద నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎండ తీవ్రత కారణంగా ఈ నెల13 న పోలింగ్ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలలో తగినంత ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం తాగునీటి వసతి, మరుగుదొడ్లు, ర్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత మరుసటి రోజు 14న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్లో ఎన్నికల అబ్జర్వర్ పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన డాక్యుమెంట్ ను అన్ని పార్టీల ప్రతినిధులకు చూపించడం జరుగుతుందని ఆయన చెప్పారు. సమావేశంలో ఆర్డీవో మధు మోహన్, డీపీఆర్‌ఓ ఎం.ఏ.రషీద్, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.